నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 17, అక్టోబర్ 2025 16 పేజీలు




# ఐసిడిఎస్ కేంద్రాల్లో సమర్థవంతంగా సేవలందించాలి

## కలెక్టర్ ఎం. హనుమంతరావు

**భువనగిరి అక్టోబర్ 16 ప్రభావతవార్త**
ఐసిడిఎస్ కేంద్రాల్లో సమర్థవంతంగా గర్భిణీలకు సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మహిళా, శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

2వ పేజీలో..






**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** సుదీర్ఘ పోరాట ఫలితంగా బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాను 42!! రిజర్వేషన్లు సాధించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకుంది. శాసనసభలో బిల్లు ఆమోదించి గవర్నర్కు పంపింది. రిజర్వేషన్ల అమలుకు జీవో 9 జారీ చేసింది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ కూడా ప్రకటించింది. మొదటి విడత నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. బీసీలంతా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని తాము అనుకున్న రిజర్వేషన్లు సాధించుకున్నామని సంతోష పడుతున్న సమయంలో జీవో 9 పై హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.

# ఉద్యమానికి.. సిద్ధమవుతున్న బీసీలు

2 లో..

- ఈనెల 18న నిర్వహించే బంద్‌కు మద్దతు కూడగడుతున్న నేతలు
- ప్రత్యేక లీవ్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం కోర్టు
- తెలంగాణ సాధన తరహాలో ఉద్యమించాలంటున్న బీసీ సంఘాలు
- 42శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యం అంటున్న బీసీ సంఘాలు

సుదీర్ఘ పోరాటానికి ఫలితం లేకుండా పోయిందని బీసీలంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గురువారం ప్రభుత్వము సుప్రీంకోర్టులో ప్రత్యేక లీవ్ పిటిషన్ దాఖలు చేయగా విచారణ చేపట్టారు. విచారణ చేసిన అనంతరం పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టి వేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నందున పిటీషన్ను విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. పాత రిజర్వేషన్లపై ఎన్నికలు నిర్వహించుకోవచ్చని పేర్కొంది. తదుపరి విచారణ హైకోర్టులోనే కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించకుండా పిటీషన్



# మిగిలింది.. రెండు రోజులే

2 లో..

- వ్యాపారుల మాయాజాలం
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడే ఛాన్స్
- మద్యం టెండర్లపై వ్యాపారుల సిండికేట్ కదలికలు

**భువనగిరి, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియలో ఈసారి వ్యాపార వర్గాలు ముందస్తుగానే సిండికేట్ ఒప్పందాలకు దిగుతున్నాయి. ఉమ్మడి జిల్లా వారీగా ఇప్పటికే వ్యాపారులు తమకు సన్నిహితంగా ఉన్న వర్గాలతో చర్చలు జరిపి, ప్రధాన దుకాణాలకు పోటీ పడకుండా మోన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు సమాచారం.గత సంవత్సరం టెండర్లలో కనిపించిన తీవ్ర పోటీ ఈసారి కనిపించకపోవడం, వ్యాపార వర్గాల్లో కొత్త వ్యూహా లను సూచిస్తోంది.

ముఖ్యంగా టెండర్ ఫీజులు పెరగడం, అలాగే కొత్త నియమావళి ప్రకారం లైసెన్స్ రీన్యూవల్ నిబంధనలు కఠినతరం కావడం వ్యాపారులను జాగ్రత్తగా ముందుకు సాగేట్టు చేస్తోంది. ఈసారి టెండర్లలో మొత్తం బిడ్ మొత్తాలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, వ్యాపార వర్గాలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇష్టపడడం లేదని తెలిసింది.ప్రధాన ప్రాంతాల్లో ఈ సిండికేట్ ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.



2వ పేజీలో..

- మునగాల రెవిన్యూ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- రెవెన్యూ అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలి
- మునగాలలో నలుగురు రెవెన్యూ సిబ్బంది సస్పెన్షన్

# రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ కొరడా

**మునగాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల రెవిన్యూ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖీల్లో భాగంగా కార్యాలయంలో విధుల పట్ల నిరక్ష్యంగా ఉండి సమయపాలన పాటించని నలుగురు సిబ్బందిని కలెక్టర్ సస్పెన్షన్

# ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం

2 లో..



## రూ. 8 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఫైర్ ఆఫీసర్

**నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు 16 :**
నల్లగొండ జిల్లా కేంద్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వేసిన వలలో అవినీతి తిమింగలం చిక్కింది.

## ఉద్యమానికి సిద్ధమవుతున్న బీసీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కొట్టి వేసింది. హైకోర్టులోనే తదుపరి విచారణ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక హైకోర్టు తీర్పు వెలువడేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యవేదికగా ఏర్పడి మరో మారు రిజర్వేషన్ల సాధనకు ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నాయి. ఈనెల 18న రాష్ట్ర బంద్ కు బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమించేందు కుగాను అన్ని రాజకీయ పక్షాల నాయకుల మద్దతును కోరుతున్నాయి. అందులో భాగంగానే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, వామపక్షాల నాయకుల, ప్రజా సంఘాల మద్దతును బీసీ నేతలు కోరారు. ఈ మేరకు వారిని కలిసి బంద్ కు మద్దతు ఇవ్వాలని, రిజర్వేషన్లు సాధించేంతవరకు సహకరించాలని బీసీ సంఘాల నేతలు కోరారు. సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయా పార్టీల నాయకులు హామీ ఇచ్చారు. బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో సంఘాల నాయకులు రాజకీయ పక్షాల నేతలను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకుందామని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. మూడు దశాబ్దాల పాటు సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమానికి బీసీ సంఘాలు బలహీన వర్గాల ప్రజలు ఎంతగానో సహకరించాలని బీసీలు తలపెట్టిన మద్దతుకు తమ పూర్తి సహకారం ఉంటుందని మందకృష్ణ మాదిగ బీసీ నేతలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్‌రావు కూడా బిజెపి బీసీలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదమే సమస్యకు కారణమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీసీలు సమావేశాలు నిర్వహించుకుని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాయి. బీసీలంతా ఐక్యత రాగంతో ముందుకు సాగాలని అనుకున్న రిజర్వేషన్లు సాధించుకోవాలని బీసీ నేతలు పిలుపునిస్తున్నారు. సుప్రీంకోర్టులో కూడా ప్రభుత్వానికి చుక్కెదురు కావడంతో ఇక బీసీలు కూడా ఉద్యమం ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిర్ణయానికి వచ్చారు. సిపిఎం, సిపిఐ, తెలంగాణ జన సమితి, సిపిఐ ఎంఎల్ తదితర పార్టీలు మద్దతు ఇవ్వాలని బీసీ సంఘాలు కోరాయి. అదేవిధంగా విద్యాసంస్థలు కూడా బంద్ నిర్వహించి సహకరించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు బందకు మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటుంది. లేని పక్షంలో బీసీల నుండి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. బీసీలు సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసే దిశగా ప్రభుత్వం ఉంది. సుప్రీంకోర్టుకు వెళితే ప్రయోజనం కలుగుతుందని పిటిషన్ ప్రభుత్వం దాఖలు చేయగా డిస్మిస్ చేయడంతో తిరిగి ప్రభుత్వం ఆలోచనలో పడింది. బీసీలు మాత్రం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా పావులు కదుపుతున్నారు. ప్రభుత్వము సమస్యను ఎలా అధిగమించాలి అనే విషయమై చర్చిస్తుంది.

## మిగిలింది రెండు రోజులే

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానికంగా ప్రభావం కలిగిన వ్యాపారులు ప్రతి సారి టెండర్లను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుండటంతో ఎక్సైజ్ శాఖ అధికారులు సదరు పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తోంది. పారదర్శక టెండర్ల నిర్వహణకు సాంకేతిక పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టెండర్లు ఈ నెల 18 తో పూర్తవుతాయని, టెండర్లలో ఏదైనా అనుచిత వ్యవహారాలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గతంలో నిర్వహించిన వైన్ షాపు టెండర్ల లో 335 షాపులు ఉండగాప్రస్తుతం అందులో ఆరు షాపులను సంఖ్యనుతగ్గించారు. ప్రస్తుతం 329 షాపులకు మాత్రమేఎక్సైజ్ అధికారులు టెండర్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో82 వైన్ షాపులకు, నల్గొండ జిల్లాలో 154 వైన్‌షాపులకు టెండర్ దరఖాస్తులు స్వీకరిస్తుంటే అదేసూర్యాపేట జిల్లాలో గతంలో 99 వైన్ షాపులకుటెండర్ దరఖాస్తులు స్వీకరించగా ప్రస్తుతంఆరు షాపులకు ఆదాయం రావడంలేదని 93షాపులకు మాత్రమే టెండర్ల దరఖాస్తుల ప్రక్రిను కొనసాగిస్తున్నారు. ఆశించిన స్థాయిలో సేల్స్ లేవని సూర్యాపేట జిల్లాలోని మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలకీడు తోపాటు కోదాడ టౌన్ లోని ఒక షాప్ కు లైసెన్స్ ఇవ్వడానికి ఎక్సైజ్ అధికారులు నిలిపివేశారు. 2023 సంవత్సరంలో నిర్వహించిన టెండర్లదరఖాస్తుల స్వీకరణలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా15,276 దరఖాస్తులు వచ్చాయి . అందుకుగానుప్రభుత్వానికి 305.52 కోట్ల ఆదాయం చేకూరింది. యాదాద్రి జిల్లాలో గతంలో 82 వైన్ షాపులకుగాను 3970 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 154షాపులకు గాను 7057 దరఖాస్తులు, సూర్యాపేటజిల్లాలో 99 షాపులకు గాను 42 50 దరఖాస్తులుచొప్పున వైన్ షాపుల టెండర్ల కోసం ఎక్సైజ్‌అధికారులకు దరఖాస్తులు అందాయి. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో కేవలం 1013 దరఖాస్తులు మాత్రమే అందాయి అదే నల్గొండ జిల్లాలో గతంలో 1504 షాపుల గాను 7057 దరఖాస్తులు వస్తే ప్రస్తుత మాత్రం 496 దరఖాస్తులు మాత్రమే వచ్చినాయి. వాస్తవంగా రేపటి లోపు టెండర్ దరఖాస్తుల గడువు ముగుస్తుండడంతో గతంలో వచ్చిన దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో ప్రభుత్వా నికి భారీ ఆదాయానికి గండి పడే వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో 3970 దరఖాస్తులు వస్తే ప్రస్తుతం కేవలం 1013 దరఖాస్తులు మాత్రమే అందాయి .యాదాద్రి జిల్లాలో 82 షాపుల గాను అత్యధికంగా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో నిర్వహించే వైన్ షాప్ నిర్వాణకు 49 దరఖాస్తులు వచ్చినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి

## ఐసిడిఎస్ కేంద్రాల్లో సమర్థవంతంగా సేవలందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగర్భిణీలు ఆరోగ్యవంతమైన శిశువును జన్మనివ్వాలంటే మంచి పోషకాహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, చిన్నపాటి వ్యాయామం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రసవాలు తప్పనిసరిగా ప్రభుత్వ దవాఖానల్లో చేయించుకోవాలని, అలా చేస్తే వైద్య సేవలు సులభంగా అందుతాయని, తల్లిశిశు ఆరోగ్య రక్షణకు ఉపయోగకరమని చెప్పారు. ప్రతి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు తన కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లల హాజరును పెంచేందుకు కృషి చేయాలని, సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. త్వరలోనే ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీ టీచర్ల సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతం నిర్వహించి, ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాశనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ. భాస్కర్‌రావు మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బాలమృతం ప్లస్ అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రాథమిక పాఠశాలలకు సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆ పాఠశాలల్లో కలిపే చర్యలు చేపడతామని, ఇందుకోసం అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మాత్రమే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. పోషణ మాసం కార్యక్రమాలను అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విజయవంతంగా నిర్వహించినందుకు ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ యశోద, జిల్లా వైద్యశాఖ అదనపు సంచాలకుడు ప్రశాంత్ రెడ్డి, సీడీపీవోలు, సూపర్వైజర్లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, పోషణ అభియాన్ బృందం, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంస్థ ప్రగతే ధ్యేయం

**రూ. 1.45 కోట్ల వ్యయం ఎల్ 45 లేత్ మెషిన్ ప్రారంభించిన జిఎం(ఈ!!ఎం) దామోదర రావు**

**కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
సంస్థ ప్రగతే ధ్యేయం గా పనిచేసే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ ఆదేశాల మేరకు డైరెక్టర్(ఈ!!ఎం) ఎం.తిరుమల రావు సూచనల మేరకు రూ.1.45 కోట్ల వ్యయం గల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఎల్45 లేత్ మెషిన్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని సెంట్రల్ వర్క్ షాప్ జిఎం(ఈ!!ఎం) ఎన్.దామోదర రావు అన్నారు. సింగరేణి కార్పొరేట్ పరిధి లోని సెంట్రల్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎల్ 45 లేత్ మెషిన్ ను గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భముగా జిఎం మాట్లాడుతూ... ఈ యంత్రం సహాయం తోఅత్యంత వేగం, కచ్చితత్వంతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా లో వాడే డ్రమ్ము హబ్బులు, ఫ్యాన్ షాఫ్ట్ లను తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని తయారు చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు.

## రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ కొరడా

**(మొదటి పేజీ తరువాయి..)**

చేశారు. ఊహించని విధంగా రెవెన్యూ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేయడం గైర్హాజరైన సిబ్బందిని గుర్తించి వారిని సస్పెండ్ చేయడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిబ్బంది గైర్హాజరే కాకుండా రెవెన్యూ కార్యాలయం రికార్డులను సిబ్బంది పనితీరును అధికారుల పనితీరుపై ఆయన ఆరా తీశారు. విధులకు గైరాజరైన డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీఎస్ఓ సంపత్, జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్, రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్‌ను ఆయన అప్పటికప్పుడే సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నారు. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు, సిబ్బందిలో కలవరం కలిగించింది. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ, సమయపాలన పాటించని, కార్యాలయానికి వచ్చిన బాధితుల పనుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఈ సంఘటన చెంపపెట్టుగా మారింది. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులపై, సిబ్బందిపై ఇటీవల బాధితులు నుంచి అనేక విషయాల్లో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మునగాలలో జరిగిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బందిలో మార్పు వస్తుందని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం..

**(మొదటి పేజీ తరువాయి..)**

గురువారం పక్కా సమాచారం మేరకు ఏసీబీ అ ధికారులు జరిపిన మెరుపు దాడి లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని అ గ్నిమాపక కేంద్ర కార్యాలయం స్టేష న్ ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ రె డ్డి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. దీపావళి టపాసుల దుకాణం అను మతి కోసం రూ. 8 వేలు లంచం తీ సుకుంటూ ఏసీబీ అధికారులకు రె డ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. నల్ల గొండ జిల్లా కేంద్రంలోని ఫైర్ డి పా ర్టమెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారు ల తనిఖీలు చేపట్టగా దీపావళి సం దర్భంగా క్రాకర్స్ షాపు ఏర్పాటు చే యడానికి షాపు నిర్వాహకుడి ద గ్గ ర రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కారు. మరిన్ని పూర్తి వి వరాలు ఇంకా తెలియాల్సి ఉంది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంజి కళాశాల మైదానంలో క్రాకర్స్ షాప్ ఎన్‌ఓసి అనుమతి కోసం పట్టణ ఫైర్ ఆఫీసర్ ను సంప్రదించగా ఆయన రూ. 10 వేలు డిమాండ్ చేయగా రూ. 8 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. చేశారు. బాధితుడు గురువారం సాయంత్రం సమయంలో ఎన్జీ కాలేజ్ మైదానంలో పట్టణ ఫైర్ ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డిని కలిసి డబ్బులు ఇచ్చేందుకు అంగీకారం తెలపడంతో ఆయన తన బైక్ సీట్ ప్యాకెట్ లో డబ్బులు పెట్టాల్సిందిగా ఆదేశించడంతో బాధితులు అందులో నగదు పెట్టడంతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ చందర్ ఈ విషయంపై పూర్తి వివరాలు సేకరించడంతో పాటు పట్టణ ఫైర్ ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డి కార్యాలయంతో పాటు ఇండ్లలో సోదాలు చేపట్టారు. పూర్తి విచారణ అనంతరం ఎస్ఎఫ్ఓను శుక్రవారం నాంపల్లి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎసిబి డీఎస్పీ తెలిపారు.

## నేర దర్యాప్తులో ఆధారాలు చాలా కీలకం

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త**

నేర దర్యాప్తులో ఆధారాలు చాలా కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో గల భవనంలోని ఆధునికరించిన ఫింగర్ ఫ్రింట్ యూనిట్ కార్యాలయాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ, ఫింగర్‌ప్రింట్ యూనిట్లలోని కార్యాచరణను వేగవంతం చేయడానికి ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారని అన్నారు. పోలీసు శాఖలో ఫింగర్‌ప్రింట్ యూనిట్ అనేది వేలిముద్రల శాస్త్రీయ విశ్లేషణ ద్వారా నేరాలను పరిష్కరించడానికి మరియు అనుమానితులను గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. క్రైమ్ సీన్ నుంచి వేలిముద్రలు సేకరించడం, అనుమానితుల వేలిముద్రలను రికార్డులతో సరిపోల్చడం, మరియు నేర పరిశోధనలో సహాయం చేయడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్, ఆర్ ఐ కామరాజు, సురేష్, ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

# మాచన రఘునందన్ కు సైన్టెక్ కితాబు

### సమాజంలో మార్పుకు "మాచన" కృషి అద్భుతం

### ప్రత్యేక కథనం రాసిన అమెరికా పత్రిక



**నల్గొండ టౌన్ అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఓ వ్యక్తి విజయం ఉన్న ఊళ్ళో చెప్పు కుంటారు. అలా అందరికీ తెలుస్తుంది.గొప్ప విజయం సాధిస్తే.. మండలం దాటి జిల్లా..వరకు ఆపై రాష్ట్ర స్థాయిలో చెప్పుకోదగ్గ విషయం అవుతుంది. ఇది సాధారణంగా.. స్థానిక మీడియా లో.. తోచిన తీరులో వార్తలు, వార్తా కథనాలు రావడం సహజం. ఇక బహు అరుదైన ఘనత ఏదైనా సాధిస్తే.. జాతీయ మీడియా కూడా న్యూస్ లేదా స్టోరీ క్యారీ చేస్తుంది. సాధించిన విజయం మరికొంత మంది కి స్ఫూర్తిదాయకం కావాలని ప్రత్యక్ష/ ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేస్తారు.. కానీ ఓ వ్యక్తి గురించి అక్కడెక్కడో అమెరికా లో .. ఓ పత్రిక ప్రత్యేకంగా రాయడం నిజంగా గర్వకారణమే.వైద్యులు రోగికి చికిత్స చేస్తారు. కానీ.. చికిత్స కంటే నివారణ ముఖ్యం అని చాటిచెప్తూ.. తపస్సు చేస్తున్న ఋషి మాదిరిగా.. సమాజ హితం కోసం తపన పడే ఓ అరుదైన వ్యక్తి మాచన రఘునందన్ అని రాశారు. అమెరికాలో వెలువడే శాస్త్ర, విజ్ఞాన మాస పత్రిక సైన్టెక్ లో.పొగాకు నియంత్రణలో అసాధారణ కృషి చేస్తున్న మాచన రఘునందన్ అసామాన్యుడని, అంతర్జాతీయ శాస్త్ర, విజ్ఞాన పరిశోధన మాస పత్రిక సైన్టెక్నాల్ శ్లాఘించింది. గూగుల్ లో ఈ విషయాన్ని విదితం చేసింది. ప్రపంచ దేశాల వైద్యుల పరిశోధనలు ప్రచురించే పల్మనరీ మెడిసిన్ పత్రిక, పొగాకు నియంత్రణ కేన్సర్ నివారణ, క్యాన్సర్ చికిత్స కోసం చేస్తున్న పరిశోధనలను ప్రచురిస్తోంది. ఈ కోవలోనే.. పల్మనరీ మెడిసిన్ పత్రిక ప్రచురించిన.."మాచన రఘునందన్ ద టుబాకో కంట్రోల్ మిషన్" అనే అంశం సైన్టెక్ ను ప్రధానంగా ఆకర్షించింది. ఒక వ్యక్తి పొగాకు నియంత్రణ కోసం ఓ ఋషిలా మారాడని, యజ్ఞం చేస్తున్నాడని ప్రస్తుతించింది. పొగాకు నియంత్రణకు ఈ విధంగా అలుపెరుగని, నిర్విరామ కృషి చేయడం అద్వితీయం, అమోఘం అని సైన్టెక్ కొనియాడింది. ఈ విషయం తెలియాలని గూగుల్ లోనూ పొందుపరచింది. ఇలా ఓ సామాన్యుడి అసామాన్య కృషిని గూగుల్ వేదికగా జన బాహుళ్యానికి చేరడం.. ఓ సామాన్యుడి అసామాన్య విజయం..!

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**దేవరకొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే లక్ష్యంతోనే మోడల్ స్కూల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో కార్పొరేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు



పనిచేస్తున్నాయని అన్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ కు సహకరించిన శ్రీను నాయక్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 18న బీసీల బంద్ ను జయప్రదం చేయాలి

### బిసి పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్



**దేవరకొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యతిరేకులపై నిరసనగా ఈ నెల 18న నిర్వహించే బీసీల బంద్ లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలోని స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. తెలంగాణ బంద్ కు విద్యా, వ్యాపార, వాణిజ్య సం స్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురకారపు సత్యం గౌడ్, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సత్యం, యూత్ అధ్యక్షులు పోతురాజు ధనరాజ్ యాదవ, కొండమల్లేపల్లి యూత్ మండల అధ్యక్షులు కలగోని రమేష్ గౌడ్, కొప్పుల శివ, కుంభం సిద్ధూ, పచ్చిపాల మహేష్ యాదవ్, గోపి గౌడ్, సతీష్ స్వామి, కుంభం శేఖర్, కొండల్,గొడుగు శివ యాదవ్,ఉప్పునుంతల శివకృష్ణ యాదవ్,నేతల రాజు యాదవ్,శివ గౌడ్,అఖిల్, పాల్గొన్నారు,

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** చిట్యాల పట్టణ కేంద్రంలో ఈ నెల 25న జరగబోయే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగుళ్ల అచ్చాలు గౌడ్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి, ఏపూర్, పెద్దకాపర్తి గ్రామాల్లోని గీత సొసైటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన మహాసభల కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాటం చేసి సాధించిన హక్కులను పాలక పక్షాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియాలను విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల నాయకులు బొంగు వెంకటేశం, బూరుగు సత్తయ్య, అంతటి తిరుమలయ్య, అంతటి యాదయ్య, పొట్లపల్లి శ్రీధర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**కట్టంగూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త,**
గుండెపోటు వచ్చి ఎవరైనా సడన్ గా పడిపోయినప్పుడు సిపిఆర్ చేసే విధానాన్ని కట్టంగూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి డాక్టర్ పి.వెంకటేష్ వారి వైద్య బృందం విద్యార్థులకు ఆపదలో ఉన్న వారిని ప్రాథమికంగా చేయవలసిన అత్యవసర వైద్య సహాయం గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వి.నరసింహారావు మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఏఎన్ఎం గోషిక వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొంకా అంథోని, యం.ఏ.గఫూర్ , ఆశ వర్కర్లు చెరుకు జానకి, అబ్బగోని సంతోష, అంతటి పద్మ, పొడిచేటి సునీత తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో మహిళా మృతి

**మిర్యాలగూడ. అక్టోబర్ 16 ప్రభాతవార్త**
విద్యుత్ షాక్ తో మహిళా మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన శిరీషాల నరసమ్మ (58) కూలి పని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తుంది. బుధవారం కూలి పనికి వెళ్లిన ఆమె సాయంత్రం ఇంటికి తిరిగివచ్చింది. రాత్రి 9 గంటల సమయంలో ఉతికిన బట్టలు ఇంటి ఆవరణలో ఉన్న దండంపై ఆరేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గురువారం ఉదయం గ్రామంలోని తోటి మహిళా కూలీలు నరసమ్మకు కూలి పనికి తీసుకెళ్ళేందుకు ఇంటికి వెళ్లి పిలువగా ఎంతకు పలకకపోవడంతో అనుమానం వచ్చి లోపల వెళ్లి చూడగా దండెం వద్ద విగితజీవితగా పడి ఉంది. దీంతో ఆమెను చూసిన కూలీలు స్థానికులకు, చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. కాగా నరసమ్మ భర్త ఇటీవల కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆమె కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఆమె ప్రస్తుతం ఒంటరిగానే ఉంటుంది. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నవంబర్ 2న సాయిబాబా జీవిత చరిత్ర సంపూర్ణ నాటక ప్రదర్శన

**చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
శ్రీషిరిడి సాయిబాబా జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సంపూర్ణ నాటక ప్రదర్శన నవంబర్ 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు చిట్యాల పట్టణ కేంద్రంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు సాయి గురు కెవిబి స్వామి, సాయి పురోహితుడు వి. రమణమూర్తి తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కనున్న శ్రీ షిరిడీ సాయిబాబా గుడిలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు సాయిబాబా ప్రవచనాలను వివరించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సాయిబాబా జీవిత చరిత్ర నాటక ప్రదర్శన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు హైమా, వాణి, నర్మద, డాక్టర్ బి. గాంధీ, రేగొండ వేణుమాధవ్, గంధం భాస్కర్, ఇమ్మడి శివ, పాలది రమేష్, సకినాల నాగమణి, ధనుంజయ రెడ్డి, మందడి లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి మతిస్థిమితం లేని వృద్ధుడు మృతి

**అడ్డగూడూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జానకీపురం మూడు రోజుల క్రితం అదృశ్యమైన మతిస్థిమితం లేని వృద్ధుడు కట్కూరి లక్ష్మయ్య(70) బావిలో పడి మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. గురువారం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో శవం తేలి ఉండటాన్ని గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి శవాన్ని బయటకు తీయగా.. లక్ష్మయ్యగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గుర్తించారు. వృద్ధుడు ఈ నెల 14న కుటుంబ సభ్యులకు తెలియకుండా ఇంటి నుంచి వెళ్లాడని మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# లింగయ్యకు నివాళులర్పించిన మంజు రాజు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 16**



మండలంలోని ఏపి లింగోటం గ్రామానికి చెందిన సాతిరి లింగయ్య ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసు కున్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ల మంజు రాజు, స్థానిక నాయకులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బందారపు శివరాం ప్రసాద్ , ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు చెరుకు సుందర్ తదితరులు ఉన్నారు.

# ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

**కోదాడ అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ లో కేఆర్ఆర్ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్, ప్రాధమిక పాఠశాల, అంగన్వాడీలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. కేఆర్ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని, ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని, ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు జీవన విధానాలు ఉంటాయని దానికి తగట్టుగా అవకాశాలు ఎంచుకోవాలన్నారు. విద్యార్థుల సామర్థంను బట్టి



భవిష్యత్ ఉంటుంది కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్స్ పై నాలేడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి, సమయపాలన పాటించాలని సూచించారు. టాయిలెట్స్ కొరత ఉందని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆయన ఆదేశించారు. తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు మంచిగా



పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ రుచి కరంగా వంటలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎంఈ ఓ సలీం షరీఫ్, ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఆర్ఐ రాజేష్ అధికారులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ



**నడిగూడెం, అక్టోబర్16, ప్రభాతవార్త:** నడిగూడెంలోని కొల్లు లక్ష్మీ         ్మనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గత ఏడు రోజులుగా ఏక్లాస్ ఖాన్ పేట, తండా గ్రామాలలో నిర్వహించిన ప్రత్యేకశిబిరము గురువారం ముగి సింది. ముఖ్యఅతిథిగా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయ అధికారి డాక్టర్ మద్దిలేటి పసుపుల పాల్గొని వాలంటీర్లకు సర్టిఫికెట్స్, ఉత్తమ వాలంటీర్లకు బహుమతుల ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డి. విజయ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. వాలంటీర్ల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల లో సేవాదృక్పథాన్ని పెంపొందించడానికి గత ఏడు రోజులుగా నిర్వహించ బడిన వివిధ కార్యక్రమాలలో వాలంటీర్లు చురుకుగా పాల్గొని వారి సేవను చాటుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా డాక్టర్ షేక్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వారిని అభినందిస్తూ, ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామంలో చేపట్టి అందరి ప్రశంసలను పొందారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సి రెడ్డి, భాస్కర్ ఉపాధ్యాయులు ఉపేందర్ కళాశాలబోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల తనిఖీకి బృందాలు

**నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై ప్రభుత్వము ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పలు వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ క్రమంలోనే పాఠశాలల తనిఖీకి సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను పరిశీలించేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచడంతోపాటు మెరుగైనఫలితాల సాధనకై ప్రభుత్వము చర్యలు చేపట్టింది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సబ్జెక్టు నిపుణులతో 11 టీములను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. టీముల ఏర్పాటులో నిమగ్నమయ్యారు. జిల్లాలో 600 ప్రాథమిక పాఠశాలల తనిఖీకి ఆరు బృందాలు, 76 ప్రాథమికోన్నత పాఠశాలల తనిఖీకి ఒక బృందం 180 ఉన్నత పాఠశాలల తనిఖీకి నాలుగు టీంలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాస్థాయిలో ముగ్గురుతో ఒక బృందం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. మరో ఇద్దరు సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఉంటారు. ప్రాథమికోన్నత పాఠశాలల తనిఖీకి ముగ్గురుతో బృందాన్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ నోడల్ అధికారిగా ప్రధానోపాధ్యాయుడు ఒకరు, ఒక ఎస్జీటీ సభ్యుడిగా ఉంటాడు. ఉన్నత పాఠశాలల తనిఖీకి 9 మంది సభ్యులు ఉంటారు. జిహెచ్ఎం మోడల్ అధికారిగా ఉంటారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతికశాస్త్రం, జీవ శాస్త్రం, సాంఘిక శాస్త్రం బోధించే ఏడుగురు ఉపాధ్యాయులు బృందంలో ఉంటారు. వీరితోపాటు పిడి కూడా ఉంటారు. బృందాలలో సభ్యులను అర్హులైన వారిని కలెక్టర్ ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేయనున్నారు. బృందాలలో సభ్యులుగా ఉండాలంటే పలు నిబంధనలు అమలు చేస్తున్నారు. 10 సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని సంబంధిత సబ్జెక్టులో పాఠ్యాంశ ప్రదర్శన ఇవ్వగలిగి ఉండాలని విద్యాశాఖ నిర్వహించిన పలు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇచ్చేలా నిబంధనలు రూపొందించారు. చక్కని రాత మోఖిక బావ వ్యక్తీకరణ నైపుణ్యాలతో పాటు కంప్యూటర్ డిజిటల్ అక్షరాస్యతలో ప్రతిభాశాలి అయి ఉండాలి. కలెక్టర్ డీఈఓ మరో జిల్లాస్థాయి అధికారి కమిటీలో ఉంటారు. కమిటీల ఏర్పాటులో అధికారులు నిమగ్నమయ్యారు. త్వరలో తనిఖీలను ప్రారంభించనున్నారు. ఇంతకుముందు తనకి బృందాలను ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ నిర్ణయించగా పలు ఉపాధ్యాయసంఘాలు వ్యతిరేకించాయి. మధ్యలో కొంత కాలం బ్రేక్ ఇచ్చారు. తిరిగి విద్యాశాఖ తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# కొనసాగుతున్న గ్రామసభలు

**నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనుల గుర్తింపు నిమిత్తం జిల్లాలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 23 మండలాలలోని 486 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పనులను గుర్తించనున్నారు. ఈ మేరకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. గ్రామసభల్లో అందరి ఆమోదం తో పనులు గుర్తిస్తున్నారు. అక్టోబర్ 2న గ్రామసభలు నిర్వహించాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తననియమావళి నేపథ్యంలో కొత్తపనులు గుర్తించ లేదు. ఈలోపు ఎన్నికలకోడ్ తొలగిపోవడంతో గ్రామసభలు నిర్వహించి పనులు గుర్తిస్తున్నారు. 58 రకాల పనులు గుర్తించే విధంగా ప్రణాళిక రూపొందించారు. గుర్తించిన పనులను జిల్లా అధికారులకు పంపి అనుమతులు తీసుకుంటారు. 2026 ఏప్రిల్ 1న కొత్తగా గుర్తించిన పనులను ప్రారంభిస్తారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో కూలీల సహాయాన్ని తీసుకుంటారు. పంట పొలాల్లో కూలీలతో ఇసుక మేటలు తొలగించనున్నారు. పనులు లేని సమయంలో ఎక్కువమందికి పనులు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి సంవత్సరము చేపట్టే పనులు కాకుండా కొత్త పనులు గుర్తించి ప్రారంభించనున్నారు. జిల్లాలో 1.34 లక్షల కూలీలు నమోదయ్యారు. 2.63 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ పనులు కల్పించనున్నారు.

# తెలంగాణ బందు ను జయప్రదం చేయండి

**బీసీటీఏ జిల్లా అధ్యక్షులు మండలి రవి కుమార్**

**నిడమనూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ బిసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18 తారీఖున శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మండలి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బహుజనుల నోటి దాకా వచ్చిన 42 రిజర్వేషన్లను ఆదిపత్య అగ్రకుల అహంకారులు కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం సూచినియమని 10 లేని అగ్రకులాలు నిజూలీ పేరు తో అన్యాయం గా రిజర్వేషన్ లు పొందుతున్నారని న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల సర్వేలో57 శాతంగా బీసీలను నిర్ధారించిందని వారికి42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఏ రకంగా అనైతికమో చెప్పాలని కోర్టుకు వెళ్లిన అగ్రకుల నాయకులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.




# గొండ్రియాల సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**అనంతగిరి అక్టోబర్ 16 ప్రభాత వార్త:**



మండల పరిధిలోని గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 23 89 రూపాయలు, బి గ్రేడ్ సన్న రకాల ధాన్యానికి 2,3 69 రూపాయల మద్దతుధరను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లాభాలు పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యానీ విక్రయించిన రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రాలలోని సిబ్బందికి అందజేయాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీఈఓ రమేష్, డైరెక్టర్లు, వడకొప్పుల పూర్ణయ్య, నెల్లూరివెంకటప్పయ్య, ఏలూరు నాగయ్య, నెల్లూరి నరసింహారావు, చుంచు లక్ష్మి         ్మ, మాగి యాకోబు, బట్టా కొండల్ రావు, బానోతు రాము, పాలపాటి యేసోబు, కాంగ్రెస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టుముక్కల బాబురావు, నాయకులు శేషయ్య, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల ,అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సరిత అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి పిఏసిఎస్ పరిధిలో దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రమును పిఏసిఎస్ చైర్మన్ వి ఇందిర ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు తన పండించిన ధాన్యమును ఆరబెట్టి శుభ్రం చేసుకుని, పిఏసిఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పొందాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రమేష్ దీనదయాల్, ఏఓ రాజు, ఏఈఓ నాగు, వెంకటనారాయణ, పిఏసిఎస్ తాడ్వాయి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**కోదాడ టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలోని ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ బాలాజీ నాయక్ తెలిపారు. ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ తెలిపారు. పట్టణంలోని రామ్మూర్తి నగర్ నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ సరఫరా అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# సమతుల ఆహారంతోనే మానసిక ఎదుగుదల: సిడిపిఓ చంద్రకళ

త్రిపురారం. ప్రభాతవార్త:

గర్భస్థ దశలో పనులు తీసుకునే ఆహారము, ఆరోగ్య సంరక్షణ, మానసిక స్థితిని బట్టే శిశువుల ఆరోగ్యం ఉంటుందని ఈ దశలోనే మంచి సమతుల ఆహారాన్ని తీసుకొని మానసికంగా ఆనందంగా ఉండాలని దామరచర్ల సిడిపిఓ నూనె చంద్రకళ అన్నారు. పోషణ మాసోవత్సాల్లో భాగంగా గురువారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన పోషణ మహా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ఆరునెలల లోపు తల్లిపాలు అందించి ఏడో నెల నుండి అనుబంధ పోషకాహారాన్ని అందిస్తూ తల్లిపాలను కొనసాగించి మంచి ప్రేరణ ఇవ్వాలన్నారు.దీంతో పిల్లల శారీరక మానసిక అభివృద్ధి ఎదుగుదల ఉంటుందన్నారు.అనంతరం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారని,అందుకు అవసరమైన పోషకాహార ం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లుల మానసిక ప్రశాంతతకు ధ్యానం చేయాలన్నారు.మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే వివిధరకాల లబ్ధిదారులకు పోషకాహారపట్ల అవగాహన కల్పించి మంచి ఆరోగ్య పరమైన సమాజం కొరకు కృషి చేయాలన్నారు.మండల వైద్యాధికారి మాలోత్ సంజయ్ మాట్లాడుతూ గర్భిణీ అని తెలిసిన వెంటనే వైద్యఆరోగ్య సిబ్బంది వద్ద తమ పేర్లు నమోదు



చేసుకొని వారికి అవసరమైన పోషకాహారము, ఐరన్ సప్లిమెంట్లు తీసుకుని గర్భిణీ, పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఐసిపిఎస్ రమణి మాట్లాడుతూ శిశు పోషణ ఆరోగ్యంతో పాటు బాలల సంరక్షణ కూడా ముఖ్యమన్నారు.ఆర్షిత స్వచ్ఛంద సంస్థ కవిత మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఏటీఎం కానూరి నాగేందర్ మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యము,పోషణ కొరకు ఐసిడిఎస్ అందిస్తున్న సేవలను సద్వినియో గం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు,అన్నప్రాసన,అక్షరాభ్యాసాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటమ్మ, విజయలక్ష్మి ౖ, గోపిశెట్టి మల్లేశ్వరి, వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ కమలమ్మ, వైద్యారోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు

# జలాశయానికి తగ్గిన కృష్ణమ్మ జల సవ్వడి

**-ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ను మూసి వేసిన అధికారులు**

**-ప్రాజెక్టు జలవిద్యుత్ కుడి ఎడమ కాలువ ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల**

**-జలాశయం నీటిమట్టం 589.30 అడుగులు**

నాగార్జునసాగర్. ప్రభాతవార్త అక్టోబర్ 16:

నాగార్జునసాగర్ జలాశయానికి తగ్గిన కృష్ణమ్మ జలసవ్వడి గురువారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు క్రస్ట్‌గేట్లను మూసివేశారుఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా నీటివిడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 53,805,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సాగర్‌ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 589.30,అడుగులుగా ఉంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి



నీటిసామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.9534, టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉంది,కుడి కాల్వ ద్వారా 10,040, క్యూసెక్కులు ఎడమకాల్వ ద్వారా 7,852 క్యూసెక్కులు మెయిన్ పవర్‌హౌస్ ద్వారా 34,713క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200,క్యూసెక్కులు వరద కాలువ నీటి విడుదలను నిలిపివేశారు.ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 53,805,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.

# నిర్ణీత సమయంలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో కూలీల వలసల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పారదర్శక నిర్వాహనకు అందుబాటులో ఉన్న నూతన సాంకేతికతను వినియోగించుకొని నిర్ణీత సమయంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఎంపీడీవో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ నూతన సాంకేతికతలో భాగంగా మండలంలోని 32 గ్రామపంచాయతీలలో క్రియాశీలకంగా ఉపాధి హామీలు పనిచేస్తున్న 16, 892 మంది ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 11,372 మందికి (67)ఈ కేవైసీ నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే



మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయవలసి ఉన్నందున గ్రామాలలో మిగిలిన వారితో పాటు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలను నీకే వయసు పూర్తి చేసేలా చూడాలని గురువారం ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామల, పంచాయతీ కార్యదర్శికో డిరె క్క రాజేందర్, క్షేత్ర సహాయకులు వెంకన్న తదితరులున్నారు.

# అత్యవసర వైద్య సేవలపై అవగాహన

త్రిపురారం. ప్రభాతవార్త:



అవగాహనతో కూడిన అప్రమత్తత తో అత్యవసర వైద్య సేవలు పొందాల ని 108 ప్రోగ్రాం మేనేజర్ ఎస్ కే సలీం అన్నారు. గురువారం కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 108 వైద్య సేవలు,సిపిఆర్ పై విద్యార్థుల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థిదశ లోనే అత్యవసర వైద్యసేవలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహిస్తున్న వైద్య అవగాహన కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆకస్మికంగా గుండెపోటు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిపిఆర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 108 వాహనం ద్వారా అత్యవసర వైద్య సేవలతో పాటు రోడ్డు ప్రమాద బాధితులకు,గర్భిణీలకు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ప్రాథమిక వైద్యమందించి రోగులకు సేవలందిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, సిబ్బంది లకావత్ కోటి, విజయ్ పాఠశాల ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# సిపిఆర్ పై అవగాహన

నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. సి పి ఆర్ వైద్యులే చేయాల్సిన అవసరం లేదని అవగాహన ఉన్న ఎవరైనా సరే సిపిఆర్ చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చు. ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, కార్యాలయాలలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతము వయసుతో సంబంధం లేకుండా పిల్లల నుంచి పెద్దవారి వరకు గుండెపోటు వస్తుంది. గుండెపోటుకు పలు కారణాలు లేకపోలేదు. కొవ్వు పదార్థాలు అధికంగా తినడంతో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి రక్త సరఫరాకు అడ్డుపడడంతో చాలామంది గుండెపోటు బారిన పడుతున్నారు. పలు సందర్భాల్లో తీవ్ర ఒత్తిడి కారణంగా కూడా గుండెపోటు వస్తుంది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి కూడా కొన్ని సందర్భాల్లో గుండెపోటు వస్తున్న నేపథ్యంలో కాపాడేందుకు సిపిఆర్ చేయడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడతారు. సిపిఆర్ ఎలా చేయాలో వివరిస్తున్నారు. విద్యాసంస్థల్లో, బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాలు,మాల్స్,ఆస్పత్రులు,ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈనెల 13న ప్రారంభమైన అవగాహన కార్యక్రమాలు నేటి వరకు నిర్వహించనున్నారు. జిల్లా కార్యాలయాలు పోలీస్ స్టేషన్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అత్యవసర సమయాల్లో అనుసరించాల్సిన పద్ధతులను వివరిస్తున్నారు.




# ముందస్తుపు చర్యలతోనే వ్యాధుల నివారణ

త్రిపురారం.ప్రభాతవార్త:



పశువులకు సోకే వ్యాధుల నివారణకు ముందస్తుపు చర్యల తోటే పరిష్కారమని నిడమనూరు పశుశాఖ సహాయ సంచాలకులు జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు.పశువైద్య,పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధినివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు రాజేంద్రనగర్ గ్రామాలలో మూడు నెలలు పైబడిన 32 గోజాతి,396 గేదెజాతి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన గాలి కుంటు వ్యాధి వలన తీవ్రమైన జ్వరం రావడంతో పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గి,పునరుత్పత్తి,పని సామర్థం తగ్గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ చందూరి నాగేంద్ర, సంకలమద్ది శశికళ, సిబ్బంది సయ్యద్, శ్రీనివాస్,అసీమ్ హుస్సేన్, రామ్ కోటి, కృష్ణ, రేణుక, వెంకటేశ్వర్లు, భవాని తదితరులున్నారు.

# హాలియా జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పోషణమాసం కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 16:



పోషణ మాసంలో భాగంగా అనుమల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ హాలియా లోనీ కిశోర బాలికలు, బాలురకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ సువర్ణ కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారము పరిశుభ్రత సరైన త్రాగునీరు గురించి, కిశోర బాలికలలో రక్తహీనత రావడానికి గల కారణాలు వివరించారు, రక్తహీనత లేకుండా రోజు ఐరన్ సంబంధించిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, జంక్ ఫుడ్ తీసుకోరాదని దానివల్ల అనారోగ్యాలకు గురవుతారని,అలాగే పరిశుభ్రత, పాటించాలని 18 లోపు బాల్య వివాహాలు చేసుకోరాదని,అక్రమరవాణా ఫోక్సు చట్టం గురించి తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే రమాదేవి,స్కూల్ హెచ్ఎం జీ. కృష్ణమూర్తి,స్కూల్ టీచర్స్ సి డబ్ల్యూ సి వెంకన్న, పిహెచ్ న్,లుర్దు మేరీ,సి హెచ్ ఓ అనసూయ, అంగన్వాడీ టీచర్స్,వజ్రమ్మ,విజయలక్ష్మి ౖ,నర్మద,పుష్ప,అండాలు,కిశోర బాలికలు,బాలురు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన జి పి అధికారులు

ఆలేరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



ఆలేరు మండలంలోని గ్రామపంచాయతీ పాలన అధికారులు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. కలిసిన వారిలో గ్రామపంచాయతీ పాలన అధికారులు మద్ది వెంకట్ నరసింహారెడ్డి, షేక్ హైమద్, ఉదగిరి యాదయ్య, శ్రీనివాస్, జాంగిర్ అలీ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

...ఎంపిడివో మునయ్య,ఎంఈవో శ్రీనివాస్

...మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మర్రిగూడ,16అక్టోబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలలకు చెందిన 24మంది ఉత్తమ ఉపాధ్యా యులకు, అదేవిదంగా ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఏడుగురు ఉపాధ్యాయులకు,మండల వనరుల కేంద్రం సిబ్బందికి స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపిడివో మునయ్య,స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్, ఏపివో రవికుమార్,మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, వివిద సంఘాల నాయకులు పాల్గొని,వారి చేతులమీదుగా 33మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మునయ్య,ఎంఈవో శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని



అభినందించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు మాలతి, శారద,రూప్‌సింగ్,రామ తులసి,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశం, కెజిబివి ఎస్ఓ,సంఘనాయకులు ఉదావత్ లచ్చిరాం,పాల్వాయి వెంకట్‌రెడ్డి, మాస బాలరాజు,నాగవరం శ్రీనివాస్,సబావాట్ వెంకట కుమార్,శ్రీ రమణ, విటల్,రమేష్,గ్యార వెంకటేష్ కృష్ణారెడ్డి, శ్రీశైలం, బాలాజీ, వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయలు పాల్గొన్నారు.

## నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలి

...డా.గోవింద్ నరేష్ మాదిగ



**చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, జిల్లా వ్యాప్తంగా నేడు జరగబోయే నిరసనలో భాగంగా చింతపల్లి మండలంలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవింద్ నరేష్ మాదిగ పిలుపునిచ్చారు.గురువారం చింతపల్లి మండలంలో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేష్ మాదిగ హాజరై మండలంలోని ఎమ్మార్పిఎస్ ఉధ్యమ నిర్మాణ పరిస్థితులు, ప్రస్తుతం జరుగుతున్న ఉధ్యమ కార్యాచరణ అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ మండలంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించాలని కార్యకర్తలకు తెలిపారు. అదేవిదంగా అతి త్వరలో గ్రామ కమిటీల నిర్మాణం పూర్తిచేసి నూతన మండల కమిటిని ఎన్నుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ,కురుమేటి వెంకట రమణ, నల్ల శ్రీకాంత్,దామెర రామకష్ణ,ఊరె భాస్కర్,నల్ల ఆంజనేయులు, అమరేందర్ శ్యామ్, విహెచ్‌పిఎస్ నేత యాదయ్య,ప్రధాన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 18న బిసి బంద్‌ను విజయవంతం చేయాలి

**చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:**

ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బంద్‌లో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని బిసి విద్యార్థిసంఘం రాష్ట్ర కన్వీనర్ కడారి శివకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిసి హక్కులను సాధించుకోవడానికి మండలంలోని బిసిలంతా ఏకమై ఉధ్యమించాలని అన్నారు.బిసి రిజర్వేషన్‌పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని, బిసిలంతా ఏకతాటిపై నిలిచి ఉధ్యమించాలని, హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అన్ని పార్టీల బిసి నాయకులు ఇకనైనా బిసిలకు అండగా నిలిచి,రిజర్వేషన్లకు మద్దతు తెలపాలన్నారు.మన మెంతో మనకంతా రిజర్వేన్లు అని, అన్ని రంగాల్లో 42శాతం కల్పించేలా



ప్రభుత్వాలపై పోరాడాలని, సాధించేవరకు బిసిలంతా కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతి ఒక్కరూ బంద్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.బిసిల ఐక్యతతో రానున్న రోజుల్లో రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ అమలు చేయాలి

...బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

**చండూరు రూరల్,16అక్టోబర్,ప్రభాతవార్త:**



అరకొర రుణమాఫీ సరికాదని,ప్రతి రైతుకు 2లక్షల రూపాయల రుణమాఫీని ప్రభుత్వం అమలు చేయాలని భారతీయ జనాతాపార్టీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్వాయి సత్యనారాయణరెడ్డి అన్నారు.చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హామీని నమ్ముకుని రెండు సంవత్సరాలుగా చాలామంది రైతులు బ్యాంకుల్లో తమ రుణాలను రెన్యూవల్ చేసుకోకుండా ఉండి పోయారని, దీంతో రైతులపై అదనంగా వడ్డీ భారం పెరిగి పోతుందన్నారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీకాని రైతుల ఆవేధనను ఇకనైనా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.

## సహకార కుబేర స్కీంను సద్వినియోగం చేసుకోండి...

....సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న

**చండూరు,16అక్టోబర్,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో చండూరులో నూతన సహకార కుబేర డిపాజిట్‌స్కీంను డిసిసిబి నల్లగొండబ్యాంకు డైరెక్టర్,రైతుసేవా సహకారసంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అనుమల భరత్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో వివిదరకాలైన రుణాలతోపాటు డిపాజిట్ల సేకరణ ముఖ్యమని తెలిపారు.డిపాజిట్‌ల సేకరణ మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమం నవంబర్ 30వరకు ఉంటుందని తెలిపారు. ఈ స్కీంలో డిపాజిట్‌చేసిన రూపాయలకు 222 రోజులకు అధిక వడ్డీ 7.65శాతం, సీనియర్ సిటిజన్‌లకు 8.15శాతం వడ్డీ వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు వెల్మకన్నె విద్యార్థి ఎంపిక

**గట్టుప్పల్, ప్రభాత వార్త, అక్టోబర్ 16:**



నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీల్లో మునుగోడు నియోజకవర్గ స్థాయి జట్టులో గట్టుప్పల్ మండలం వెల్మకన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దోటి బన్నీ అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుగ్గ రాములు విద్యార్థిని అభినందిస్తూ, రానున్న రోజుల్లో క్రీడల్లో మరింత ప్రతిభ చూపి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు లింగయ్య, దేవదాసు, చారి, మల్లయ్య, జబూ న్నిసా బేగం, మల్లేష్, సుమా, కొండ పరమేశం తదితరులు పాల్గొన్నారు.

## 108 అబులెన్స్‌లో ప్రసవం...

....తల్లి,బిడ్డ క్షేమం



**చండూరు,16అక్టోబర్,ప్రభాతవార్త:** 108 అబులెన్స్‌లో మహిళ ప్రసవించిన సంఘటన చండూరు మున్సిపాలటీ పరిధిలో చోటు చేసుకుంది. చండూరు మున్సిపాలిటి అంగడపేటకు చెందిన రాజేశ్వరికి గురువారం తెల్లవారుజామున పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించగా,108 అక్కడికి చేరుకొని రాజేశ్వరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా,మార్గ మద్యలో శిశువు మెడకు బొడ్డుతో చుట్టుకుని ఇబ్బంది పడుతున్న రాజేశ్వరికి సిబ్బంది చాకచక్యంతో కాన్పు చేయడంతో ఆడబిడ్డ జన్మించింది.అనంతరం తల్లి,బిడ్డలను క్షేమంగా చండూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు.108 ఈఎంటి గండూరి యాదగిరి, పైలెట్ గాలిబ్,అంబులెన్స్ సిబ్బందికి రాజేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖాజీ రామారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

మండల రెవిన్యూ అధికారి పరశురాం



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని గురువారం మండల రెవెన్యూ అధికారి పరశురాం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలలో రైతులకు మోలిక వసతులు కల్పించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా, రైతులు అనంతుల వేణు, బోడ్డుపల్లి రవి, గోలి కృష్ణ, కొప్పల నరసింహా, బొజ్జ మల్లేష్, బొడ్డుపల్లి రాజేష్, గజ్జి నాగేష్, పాలకూరి నాగయ్య, గోలి రాములు తదితరులు పాల్గొన్నారు

## రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి



**కట్టంగూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు అని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పరడ, కలిమెర, ఇస్మాయిల్ పల్లి, బొల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ ల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరితో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2389 పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ



సందర్భంగా నిర్వాహ కులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మండల తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్టా నరసింహారెడ్డి, గుండు వరమేష్ గౌడ్, బండారు కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి శివ, గద్దపాటి దానయ్య, ఎర్ర వెంకన్న, పిఏసిఎస్ సీఈవో బండ మల్లారెడ్డి, ఏపిఎం ధర్మబోయిన రాములు, సిసిలు కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాద లింగస్వామి, ఐతగోని నర్సింహగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, మంగదుడ్ల శ్రీనివాస్, బుచ్చాల వెంకన్న గౌడ్, సోమగాని రామకృష్ణ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈనెల 18న రాష్ట్ర బంద్

సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 16** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారవరణ సమితి జేఏసీఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపి ఐఎంఎల్ న్యూడెమోక్రసీ. ప్రజా సంఘాల మద్దతు ప్రకటిస్తున్నాము బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కుపిలుపునిచ్చింది. న్యాయ సమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు అన్నింటికన్నీ పాల్గొని బందును విజయవంతం చేయాలని మా పార్టీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్ ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42!! రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని మా పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాలు పిఒకెఎంఎస్, ఐఎఫ్ టి యు, పవర్ ప్లై, పిడిఎస్ యు, కోరుతున్నవి.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం..



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 16** అనుకోకుండా అకాల మరణం చెందిన తమ తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు ఆ స్నేహితులు.1987 88 సం. లో నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్నారు అప్పటినుండి ఇప్పటివరకు కూడా స్నేహబంధంతో ఒకరికొకరు కలిసిమెలిసి ఉండడం ఆ స్నేహితుల ప్రత్యేకత. ఎవరి జీవితం వారు చూసుకుంటూ ఉన్నప్పటికీ ఆ మిత్ర బృందంలో ఒకరైన శిగ స్వామి మాత్రం ప్రతినిత్యం హిందూ ధర్మ పరిరక్షణకై తనను తాను అంకితం చేసుకున్నాడు. జోరుగా సాగుతున్న మతమార్పిడిలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఒంటరి పోరాటం చేశాడు. బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీకి కూడా మద్దతుగా తిరిగాడు,ఈ క్రమంలో ఎటువంటి వ్యాపారంగానే ఆర్థికపరంగా ఎదుగుదలకు కానీ ఆలోచించక పోవడంతో కుటుంబం కడుపేదరికాన్ని రుచి చూడవలసి వచ్చింది. ఇటీవలి కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంతో స్వామి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు బాధాతప్త హృదయంతో తమ తోటి మిత్రునికి నివాళులర్పించారు. ఆర్థికపరంగా ఎంతో వెనుకబడి ఉన్న వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించు కున్నారు, స్వామి కూతురికి వివాహం నిశ్చయం అయ్యింది. నేడు జరుగనున్న అమ్మాయి వివాహం కోసం మిత్రులందరూ కలిసి తమకు వీలైనంత మేర డబ్బులు సమకూర్చి గురువారం నాడు పెళ్లికూతురుకు అందజేశారు. నార్కట్ పల్లి మండలంలో చిన్న నారాయణపురం కు చెందిన సిగ స్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో కాలం చేశారు. తన కూతురు పెళ్లి విషయం తెలుసుకున్న మిత్రులందరికీ వారి నివాసానికి వెళ్లి 36 వేల రూపాయలు, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సాయం చేసిన వారుబందారు రాంబాబు,కుందూరు మోహన్ రెడ్డి,టీచర్ రవిశంకర్, టీచర్ రాంరెడ్డి, రంగ శేఖర్,ఏళ్ల వెంకన్న,బాశెట్టి శ్రీనివాస్,బండారు శ్రీనివాస్,సిగ యాదయ్య, పురం యాదయ్య, వల్లపు మల్లేష్,యాదగిరి రెడ్డి, యాదగిరి రెడ్డి (ఎడవల్లి) లారీ నర్సిరెడ్డి, అథావుర్ రెహ్మాన్, నడింపల్లి వెంకన్న, కండగట్ల శ్రీనివాస్, మాధవరెడ్డి, ప్రజ్ఞాపురం రాములు, పన్నాల లచ్చిరెడ్డి, సిగ మురళి, శ్రీశైల చారి , అందజేసిన వారు బండారు రాంబాబు, బా శెట్టి శ్రీనివాస్, సిగ యాదయ్య గౌడ్, నడింపెల్లి వెంకన్న , కుందూరు మోహన్ రెడ్డి, బండారు మురళి. టీజీ లింగం గౌడ్ పాల్గొన్నారు.

## ఈనెల 18న బీసీల రాష్ట్ర బందును విజయవంతం చేయాలి:


మునుకుంట్ల గణేష్

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 16** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఈనెల 18న బీసీ ఐకాస నిర్వహించనున్న రాష్ట్ర బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఈ రాష్ట్ర బందులో పార్టీ శ్రేణులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర బందును విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ పత్రిక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ..కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చకుండా భాజపాపై నెపమునేటేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

## నిబంధనలను సడలింపు చేయాలని వినతి

**చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షాపుల అద్దె వేలం పాట షరతులు, నిబంధనలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు శీలా రాజయ్య లు అన్నారు. గురువారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. వేలం పాట టెండరు దరఖాస్తు ఫారం కి రెండు వేల రూపాయలు, టెండరు ఇ.యం.డి రుసుం ఒక్కరికి ముప్పది వేల రూపాయలు చొప్పున చెల్లించాలనే నిబంధనలు సడలింపు చేయాలని, అదేవిధంగా కింది షాపు బహిరంగ వేలం పాటలో నెల అద్దె కనీస రుసుం



4200,పై షాపుకు 3900 లు కాకుండా మూడు వేలు, రెండు వేల రూపాయలు గా కనీస రుసుం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నర్రా మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బూరుగు క్రిష్ణయ్య పాల్గొన్నారు.

## ఈనెల 18 న తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు

బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ప్రవీణ్ యాదవ్



**కట్టంగూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని అన్ని విద్యార్థి, రాజకీయ, కుల సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తామని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి భీమనబోయిన ప్రవీణ్ యాదవ్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి లో బీసీలకు జరుగు తున్న అన్యాయాన్ని, బీసీల హక్కుల కొరకు ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ నెల 18న జరిగే తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపు తున్నామన్నారు.42 శాతం రిజర్వేషన్లు రాకపోతే మరో బీసీ ఉద్యమం మొదలు 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై ,బీసీ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలని, లేదంటే కోర్టులో కొట్టేస్తారని అన్నారు. ఏ రాజకీయ పార్టీకి బీసీలు రాజ్యాధికారంలోకి రావడం ఇష్టంలేదని ఆరోపించారు.

## తుంగతుర్తి గ్రామంలో పశువులకు టీకాలు గర్భకోష నివారణ చికిత్స

డాక్టర్ నవనీత జేవివో...

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 16** కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో నవనీత ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధులు నివారణ చికిత్స వ్యాక్సినేషన్ టీకాలు వేయడం జరిగింది. గేదలు ఆవులు ఎడ్లకు వ్యాక్సినేషన్ ఎఫ్ఎండి వేసినారు. 315 పశువులకు టీకాలు వేసినారు.56 పశువులకు గర్భ పోష చికిత్స చేసినారు. దూడలకు, కోళ్లకు నట్టల మందు గోలీలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతులు డాక్టర్ల సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదములు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవజీవన్, నవనిత జేవివో, కే మహేష్ ఎల్.ఎస్.ఏ, సైదమ్మ, వసంత సౌజన్య, గోపాలమిత్ర బృందం రావుల భిక్షం, జానయ్య, రవి ఓఎస్, హేమలత, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పూర్తి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి( శాలిగౌరారం) ప్రభాతవార్త అక్టోబర్ 16**



గురువారం ఆమె శాలిగౌరారం మండలం, అడ్లూరు ,తుడిముడి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అడ్లూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ఇప్పటివరకు ఎంత దాన్యం సేకరించారని? మిల్లులకు ఎంత మొత్తం పంపించారని? సౌకర్యాలు ఎలా ఉన్నాయని? కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ రానందున మిల్లులకు ధాన్యం పంపలేదని నిర్వాహకులు కలెక్టర్ కు తెలుపగా, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. మిల్లర్ల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా రైతులు పాటించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన 17!! తేమ రాగానే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణమే మిల్లులకు పంపించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు సైతం తక్షణమే వారి మిల్లులలో దించుకోవాలని ఆదేశించారు. తుడిమిడి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ తేమ లేకుండా , తాలు, తరుగు లేకుండా సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని కొనే విధంగా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ముందుగానే అవసరమైన లారీలు, గన్ని బ్యాగులు, ఇతర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాత సరైన తేమ ఉందని నిర్ధారించుకున్న తర్వాత ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లు లకు తరలించాలని, లారీల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పీహెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అవుట్ పేషెంట్ల వివరాలు, మందులు తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు . ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు .వంటగదిని, పరిసరాలను పరిశీలించిన అనంతరం విద్యార్థినిలతో ముచ్చటించారు. కంప్యూటర్ నేర్చుకుంటున్న విద్యార్థినిలతో ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలలో మరమ్మతుల అవసరం ఉందని పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం లో భాగంగా నిర్వహించిన సీమంతం కార్యక్రమానికి ఆమె హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతం కిట్లను అందజేశారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్ ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఒ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ,ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత

**కేజీబీవీ ల ప్రత్యేక అధికారులపై ఉంది జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త అక్టోబర్ 16** గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీ లపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షి ంచారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్సు, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులకై ఇటీవల మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ లలో అవసరమైన పనులు ,మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని,కె జి బి వి ల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ ఓ లు సవాల్ గా తీసుకోవాలని, ఆదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ,చిన్న చిన్న పనులు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమన్వయంతో పూర్తి చేసుకోవాలని,కెజిబివిలకు ఇచ్చే చిన్న మొత్తం బడ్జెట్ నుండి చిన్న పనులకు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎం ఎస్ ఓ లు కేజీబీలలో గుర్తించిన అన్ని పనులకు మంజూరు ఇవ్వాలని, అలాగే మంజూరైన పనులన్నిటి పురోగతిని లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సివిల్ పనులకు సంబంధించి పురోగతిని ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారులకు తెలియజేయాలని కె జి బి వి ఎస్ ఓ లను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు మండలాలు సందర్శించినప్పుడు ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్సు ,టాయిలెట్లు ,సంపులు, అదన తరగతుల వంటి నిర్మాణాలను చేపట్టేందుకు గుర్తించడం జరిగింది. వీటన్నిటిపై తక్షణమే అంచనాలను రూపొందించి పంపించినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుంది. అదనపు కలెక్టర్లు నారాయణ్ అమిత్, జె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డిఈఓ బిక్షపతి, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు

# వానకాలం ధాన్యం సేకరణపై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త అక్టోబర్ 16**

2025 26 వానాకాలం ధాన్యం సేకరణ సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కా రానికి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ప్రారంభించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సలహాలు, సూచనలను ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9281423653 కు కాల్ చేసి తెలియజేయాలని లేదా రాష్ట్రస్థాయి లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 18004250033 కి తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు.జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు ఇది వరకే ప్రారంభమైందని కొనుగోలు కేంద్రాలలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.అయితే ధాన్యం సేకరణకు సంబంధించిన సమస్యలపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు, అలాగే రైస్ మిల్లులలో అన్లోడింగ్ సమస్యలు, కొనుగోలు కేంద్రాలలోని సమస్యలు ఈ కంట్రోల్ రూమ్ లోని పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని, ఈ కంట్రోల్ రూమ్ లో పౌర సరఫ రాలు, సహకార, వ్యవ సాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ,పోలీస్, డిఆర్డిఓ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు విడతల్లో సిబ్బంది కంట్రోల్ రూమ్ లో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారని,



వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని, తక్షణమే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలను పరిష్కరించే ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జే .శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ జెడ్పి సీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు




# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

**రైస్ మిల్లుల కేటాయింపు జరగాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్**



**నల్గొండ రూరల్ అక్టోబర్ 16, ప్రభాత వార్త:** నల్లగొండ మండలం రాములబండ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..“ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందని“ అన్నారు.రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600-1700 మాత్రమే ఇస్తూ మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు.గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. “రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి“ అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, శ్రవణ, గోపాలు, వెంకన్న, మహిళలు మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

**అక్టోబర్ 16 ప్రభాతవార్త తిప్పర్తి**



నాగర్ కర్నూల్ జిల్లా పాలెం లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన బీ.ఎస్.సీ. నాలుగో సంవత్సరం విద్యార్థులు మహేంద్ర, అన్వేష్, జయంత్ షా, ఆకర్ష్, జై భరత్ గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా తిప్పలమ్మగూడెం ప్రజలకు వేప ఆధారిత ఫార్ములా తయారీ మరియు దానిని పంటలలో ఉపయోగించే విధానం గురించి రైతులకు అవగాహన వేప గింజలను నానబెట్టి, రుబ్బి తయారుచేసిన ఈ ద్రావణంలో అజాడిరాక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పురుగుల లార్వాలను నిరోధించి, వాటి జీవిత చక్రాన్ని అడ్డుకుంటుంది.వేప నూనెను నీటిలో కలిపి పిచికారీ చేయాలి పంట పై పొడి వాతావరణంలో పిచికారీ చేయడం ఉత్తమం. పూర్తి ఎండలో పిచికారీ చేస్తే ఆకులు మాడిపోవచ్చు.ఈ విధంగా చేయడం వల్ల రైతులు ప్రారంభ దశలోనే పురుగుల అదుపులో ఉంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వల్లపు రెడ్డి వెంకటరెడ్డి. నవీన్ రెడ్డి మేడబోయిన శివ. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. మహిళా రైతులు. వెంకటమ్మ. సుశీల. పద్మ. జ్యోతి. మంగమ్మ. తదితరులు ఉన్నారు

# సీపీఆర్‌పై అవగాహన సామాజిక బాధ్యత

*బీబీనగర్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)*

:సీపీఆర్‌పై అవగాహన సామాజిక బాధ్యత అని పిహెచ్ సి డాక్టర్ మోనిక రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి టీచర్లు, ఆశాలు, మెడికల్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన జీవన విధానం, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా ఆకస్మిక గుండెపోట్లు పెరిగాయని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు కూడా ఉన్నట్టుండి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ సీపీఆర్ (కార్డియాక్ పల్మనరీ రిససిటేషన్), లైఫ్‌సేవింగ్ టెక్నిక్స్‌పై అవగాహన కలిగి ఉండడం సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఇటీవల సమాజంలో గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయని అన్నారు. అవి వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారు కావచ్చు, బయట ఎక్కడైనా కావచ్చు గుండెపోటుతో అపస్మారక స్థితికి వచ్చిన వారికి సీపీఆర్ చేసి మెడికల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే



ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్లు పావని, కాటంరాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

# విద్యార్థులు ఇష్టంతో మ్యాథ్స్ చేయాలి

ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి

*రామన్నపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)*



విద్యార్థులు మ్యాథ్స్ సబ్జెక్టుపై భయాన్ని వదిలి ఇష్టంతో సులభంగా చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి సూచించారు. మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్, గణితావధాని ఇ. చంద్రయ్య విద్యార్థులకు ఫన్ మ్యాథ్స్, స్పీడ్ మ్యాథ్స్, బేసిక్స్, ఈజీ మ్యాథ్స్ పై అవగాహన కల్పించారు. మ్యాథ్స్ అంటే భయం పోగొట్టేలా కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో, నిత్యజీవితంలో మ్యాథ్స్ సులభంగా చేయడం బేసిక్స్ పై తగిన శిక్షణ ఇచ్చి విద్యార్థులచే గణితం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు కుక్కుడపు రమేష్, తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్ ,మంజుల ,సరోజ, పాల్వంచ హరి కిషన్, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరికి ఉపకారి

రైతుల సమస్యను పరిష్కరించిన దాత

రెండు కోట్ల ఖర్చుతో రోడ్డు పనులు

బీబీనగర్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):





"తెలుగు చిత్రసీమలో ఘన విజయం సాధించిన శ్రీమంతుడు సినిమా చూడని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదు. ఆ సినిమాలో హీరో మహేశ్ బాబుకి తన సొంత ఊరి గురించి, ఆ ఊరిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి హీరోయిన్ (శృతిహాసన్) అతనికి చెప్తుంది. దాంతో హీరో మహేశ్ బాబు.. ప్రాజెక్ట్ పేరుతో అక్కడికి వెళ్లి ఆ ఊరి ప్రజలకు శ్రీమంతుడై ఆ ఊరు ప్రజల సమస్యలు తీర్చి అందరి మన్నలు పొందుతాడు అది సినిమా"... మరి నిజ జీవితంలో... ప్రజా ప్రతినిధులు నాయకులు సైతం పట్టించుకోని ఈ రోజుల్లో రైతులు పడుతున్న బాధలను చూసి వారి సమస్యలను తొలగించేందుకు ముందుకు వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన తూర్పునూరి రాజశేఖర్ గౌడ్ తన సొంత డబ్బులను ఖర్చు చేసి పంట పొలాలకు రైతుల కోసం చక్కటి రహదారి వేయించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. నిజ జీవితంలో కూడా ప్రజలకు ఎదైనా మంచి పని చేయాలన్న సంకల్పంతో రాజశేఖర్ గౌడ్ తన సొంత గ్రామమైన గూడూరు గ్రామ శివారు నుండి భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి వెళ్లే పానాది బాట గుండా 3 కిలో మీటర్ల మేర నాణ్యత తో కూడిన సిమెంటు రోడ్డు వేయించారు. ఈ దారిలో గూడూరు గ్రామానికి చెందిన 25 మందికి పైగా రైతుల భూములు ఉన్నాయి. రెవెన్యూ రికార్డులో 33 ఫీట్ల నక్షబాట ఉన్నప్పటికీ ఈ బాట సరిగా లేకపోవడంతో చాలా సంవత్సరాలుగా రైతులు బాట కోసం ఎంపీలను, ఎమ్మెల్యేలను కలిసిన ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గ్రామాభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తూ వస్తున్న తూర్పునూరి రాజశేఖర్ గౌడ్ దృష్టికి రైతులు పడుతున్న బాధలను తీసుకెళ్లగా రైతుల కోసం మూడు కిలోమీటర్ల సిసి రోడ్డును 30 ఫీట్ల విస్తీర్ణంతో నిర్మించేందుకు ముందుకు వచ్చారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో గ్రామ శివారు నుండి రాజ్ పూర్ రహదారి మార్గంలో గ్రామ రెవెన్యూ పరిధి వరకు రాజశేఖర్ గౌడ్ పటిష్టంగా ఉండేలా సీసీ రోడ్డును వేయించారు. దీంతో దాత సహకారంతో చక్కటి రోడ్డు నిర్మాణం ఏర్పాటు కావడంతో భూములకు సైతం డిమాండ్ పెరగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగ్స్ పంపిణీ వలిగొండ

*అక్టోబర్ 16 (ప్రభాతవార్త :*



మండలంలోని గోకారం గొల్లపల్లి, నెమలి కాలువ, జాలు కాలువ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు దివిస్ లేబరేటరీ సౌజన్యంతో సుమారు రెండు లక్షల ఇరవై వేల రూపాయల వ్యయంతో 4,200 పుస్తకాలు, 245 బ్యాగులను గురువారం ప్రధానోపాధ్యాయులచే విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

*రామన్నపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)*

దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లివాడ, మునిపంపుల, కక్కిరేణి గ్రామాలలోని ఐకెపి కేంద్రాలను సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, టెంటు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ లాల్ బహుదూర్, పి.ఎ.సి.ఎస్ కార్యదర్శి జంగారెడ్డి, ఆర్.ఐ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక రూల్స్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



*భువనగిరి రూరల్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)*

:మున్సిపాలిటీ రూల్స్ కు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు. భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం పట్టణ కేంద్రంలోని భవనాల యజమానులు, లీజు దారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్, (స్థానిక సంస్థలు) పురపాలక సంఘ ప్రత్యేక అధికారి భాస్కర రావు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో అనుమతులు కలిగియున్న సెల్లార్ భవనాల యజమానులు తమ సెల్లార్లను కేవలం పార్కింగ్ కొరకే వినియోగించాలని అన్నారు. ఒకవేళ సదరు సెల్లార్ లను వ్యాపార సముదాయాలకు వినియోగిస్తే అట్టి భవనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. స్థానిక జగదేకపూర్ చౌరస్తా వద్ద గల జన్మభూమి మడిగెలను ఎవరికైతే లీజ్ నిమిత్తం కేటాయించబడినదో, అట్టి లీజు దారుడు మాత్రమే వినియోగించుకోవాలని,అలా కాకుండా సదరు షాపును సబ్ లీజ్ నిమిత్తం వేరే వారికి ఇచ్చిన ఎడల, సదరు లీజ్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు. మడిగెల బకాయి ఎక్కువ మొత్తంలో ఉన్నవారు రెండు లేదా మూడు దఫాలుగా చెల్లించగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రామలింగం మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కెట్పల్లి (ప్రభాతవార్త) అక్టోబర్ 16*

నార్కెట్పల్లి పట్టణానికి చెందిన ఎండి బురాన్ గురువారం అకాల మరణం చెందారు.వారి పార్థివ దేహా న్ని సందర్శించి నివాళులర్పించి,5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్. నివాళులర్పించిన వారిలో షబ్బీర్, యాసిన్ ఖాన్,మతీన్,,సలీం, మేడ బోయిన రాంబాబు,మట్టపల్లి నాగరాజు,మాదాసు నరసింహ,సర్వర్,వర్రె మల్లికార్జున్, కొమ్మన బోయిన రాజు,దూదిమెట్ల వెంకటేశ్వర్లు, తెలుసూరి నరసింహ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
## ముగిసిన పోషణ మాసోత్సవాలు

మిర్యాలగూడ. అక్టోబర్ 16 ప్రభాత వార్త



సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్16 వరకు మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పోషణ మాసోత్సవాలను నిర్వహించినట్లు మిర్యాలగూడ సీడీపీఓ మమత తెలిపారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పౌష్టిక అనుబంధ ఆహార ప్రయోజనాలు జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ వలన కలిగే అనారోగ్య సమస్యలు వివరించారు. ఆరోగ్య సమతుల్యత కోసం ప్రకృతి సిద్ధంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ఆహారంగా తీసుకోవాలన్నారు. అనంతరం చిరుధాన్యాలు పౌష్టికాహార వంటలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతో పాటు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పౌష్టికాహారం ప్రయోజనాల గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం, ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, కవితదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ

## 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి, అక్టోబర్ 16.(ప్రభాత వార్త)



108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆడిట్ అధికారి ఫకీర్ దాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లోని అత్యవసర సేవలను ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యవసర సేవలకు ఉపయోగించే ఆక్సీ మీటర్, ఏఈడి, ఆక్సిజన్ మెడిసిన్స్, సిబ్బంది పంతీరును తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సేవలు అందివ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం మండలాలకు అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుశిక్షి తులైన సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారని అన్నారు. ఎమర్జెన్సీ సేవలకు 108 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ సలీం, ఈఎంఈ ఎల్లావుల మధు, సిబ్బంది విమల, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్థిరాస్తి వ్యాపారం మధ్యవర్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

. డివిజన్ అధ్యక్షులు నరసయ్య

మిర్యాలగూడ. అక్టోబర్ 16 ప్రభాతవార్త:



నిరుద్యోగ యువత ఉద్యోగాలు రాకపోవడంతో నిరాశ చెందకుండా స్వయం ఉపాధి రంగాలలో జీవనోపాదులు పొందటంలో భాగంగా స్థిరాస్తి వ్యాపారం మధ్యవర్తులుగా సమాజంలో గౌరవప్రదంగా జీవించటం సంతోషకరమని అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య అన్నారు. అసోసియేషన్ పటిష్టతలో భాగంగా గురువారం దామరచర్ల మండలంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సలహాదారులుగా బాల సత్యనారాయణ, పల్లా శ్రీనివాస్, అధ్యక్షులుగా నూకల అంజని, ఉపాధ్యక్షులుగా పొదిల శ్రీనివాస్, గద్దల కాశయ్య, ప్రధాన కార్యదర్శులుగా దీ రావత్ రమేష్,బెల్లంకొండ సైదులు, కోశాధికారి కోటగిరి లక్ష్మణ్, కార్యదర్శులుగా కొండరావు శ్రీనివాస్, భయ్యా లక్ష్మీ ్మనారాయణ, అజ్మీర మాలు, నామ రవీందర్, సహాయ కార్యదర్శులుగా ఉప్పునూతల ఆనంద్, భాస్కర్, మూడవ మామ్ జీతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించి సంఘపటిష్టతకు కృషి చేయాలని అభిలాషించారు. నూతన కార్యవర్గం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. నూతన కార్యవర్గానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## పరిశుభ్రత, పోషకాహార ముఖ్యం



వేములపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవా

సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రత, పోషకహారాలు ముఖ్యమని అంగన్వాడి సూపర్వైజర్ రజిని అన్నారు. గురువారం మండలంలోని అమనగల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పోషణ మాస ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యానికి అవసరమైన, అనవసరమైన ఆహారాల గురించి స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, యూనిస్, ఉపాధ్యాయులు జయమ్మ, పద్మావతి, అంగన్వాడీ టీచర్స్ అనిత, కాంతమ్మ, ఆశ వర్కర్లు అన్నపూర్ణ, ఆయాలు సంధ్య, గర్భిణులు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు.

# రామకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బిశ్వరంజన్ మహంతి

మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు గంధం రామకృష్ణ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతి అన్నారు. గురువారం పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో జరిగిన గంధం రామకృష్ణ సంతాప సభకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బీఎల్ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి హాజరై మాట్లాడారు. రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాటి నుండి తనతో కలిసి పనిచేసిన వ్యక్తి రామకృష్ణ అన్నారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకడిగా ఉండేవారన్నారు. అతని మరణం తమను తీవ్రంగా కలచివేసింది అన్నారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బెజ్జం సాయి, గుండు నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, కొమ్ము శ్రీను, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, కోదాటి అనిల్, శ్రీనివాస్ రాథోడ్ పలు మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

మిర్యాలగూడ. అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఎవరైనా వ్యక్తి గుండె పోటుకు గురైన అత్యవసర పరిస్థితి లో సీపీఆర్ చేయడం ద్వారా వారి ప్రాణాలు కాపాడవచ్చుఅని 108 జిల్లా మేనేజర్ షేక్ సలీమ్ అన్నారు. గురువారం జీవీకే ఎంఆర్ఐ108 సంస్థ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సిపిఆర్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా రవాణాలో ఆర్టీసీ సేవలు విస్తృత మైన వని, ప్రయాణంలో ఎవరైనా స్పృహ కోల్పోయిన వ్యక్తికి సిపిఆర్ చేసే విధానం పై ఉద్యోగ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. 24/7 ప్రజలు 108 సేవలని వినియోగించుకోగలరని పేర్కొన్నారు. అనంతరం 108 ఈఎంటి వెలిజాల సైదులు, పైలట్ పగిళ్ల జానకి రాములు లు సిపిఆర్ చేసే విధానాన్ని ఆర్టీసీ సిబ్బందికి నేర్పించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

## విద్యార్థిని చితకబాదిన డిపిఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

దేవరకొండ,అక్టోబర్ 16, ప్రభాత వార్త:

డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని డిపిఆర్ పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సందర్భంగా పాఠశాల ఎదుట బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని చితకబాదిన పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితక బాధడం చాలా బాధాకారం అని ఆయన అన్నారు. తక్షణమే డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్,జగన్,రాఖీ,వెంకటేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భువనగిరి రూరల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:

భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల పిఏసిఎస్ సంఘం పరిధిలోని చందుపట్ల, వీరవల్లి, బండసోమారం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, చీమల కొండూరు, రామచంద్రపురం, ముస్తాలపల్లి గ్రామాలలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం చైర్మన్ మండడి లక్ష్మీ ్మ నరసింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు బల్గూరి. మదుసూధన్ రెడ్డి, సుబ్బూరు మహేందర్, పల్లెర్ల.స్వామి, అంగడి బాలమ్మ, గందమల్ల. వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్ల లక్ష్మీ ్మ, భూర్గూ. సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, భువనగిరి సావిత్రమ్మ, సంఘ మానిటరింగ్ ఆఫీసర్, శోభ సంఘం సీఈఓ నల్లమాస రాములు, సంఘం 8 కేంద్రాల ప్యాడి సెంటర్ల ఇన్చార్జిలు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 25న మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువత**

**సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాత వార్త :

ఈనెల 25న నియోజకవర్గం కేంద్రమైన హుజూర్ నగర్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. హుజూర్ నగర్ పట్టణం లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేష నల్ స్కూల్ లో ఈ నెల 25 న నిర్వ హించే జాబ్ మేళా ఏర్పా ట్లను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రత్యేకంగా పరిశీ లించడంతో పాటు ట్రాఫిక్ సమస్య లేకుండా అప్రోచ్ రోడ్లను నిర్మిం చాలని స్థానిక సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో



మాట్లాడుతూ డీట్ (డి ఈ ఈ టి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ), సింగరేణి సంస్థల సహకారంతో 150 కంపెని లతో మెగా జాబ్ మేళా ను ఈ నెల 25 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. వివిధ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే యువత క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసు కోవాలని తెలిపారు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, ఇంజనీ రింగ్,ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ లాంటి ప్రొఫెషన ల్ కోర్సు పూర్తి చేసిన యువతీ యువకు లతో పాటు చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులని అన్నారు. ప్రతి ఒక్కరూ జాబ్ మేళా కు వచ్చేటప్పుడు ఐదు తమ విద్యార్హతల జిరాక్స్ ప్రతులతో హాజరవ్వాలని కోరారు. ఉద్యోగమేళకు వచ్చే నిరుద్యోగులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయం లో వివిధ శాఖల అధికారు లతో జాబ్ మేళా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి జాబ్ మేళాకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలి చ్చా రు. అలాగే హుజూర్ నగర్ పట్టణ పరిధిలో గల రామస్వామి గుట్ట వద్ద ఉన్న అడ్వాన్స్ టెక్నా లజి సెంటర్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఏ టి సి లో విద్యార్థులకి సాంకేతిక నైపుణ్యా లు పెంపొదించి ఉపాధి కల్పించా లని శిక్షణ సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రామస్వా మి గుట్ట వద్ద నిర్మాణం లో ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల న నిర్మాణ పనులు, మోళిక వసతులు త్వరగా వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికా రులను, కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివా సులు, హౌజింగ్ పిడి సిధ్ధార్థ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస రెడ్డి, డిఈ జంగయ్య, వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు




## సి పి ఆర్ చేయడంతో ప్రాణాలకు రక్ష

నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చు అని బస్తీ దావఖాన వైద్యాధికారి సాయి అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పలు సూచనలు ఇచ్చారు ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలనుండి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యలు ఎదుర్కొంటున్నారని రోజువారీ తీసుకునే ఆహారంలో మార్పులు, జింక్ ఫుడ్, కొవ్వు పదార్థాలు అధికంగా తినడం వలన రక్తనాళాల్లో కొవ్వు పేరు కొనిపోయి రక్త సరఫరా సక్రమంగా జరగకపోవడంతో గుండెపోటుకు గురవుతున్నారని సిపిఆర్ చేయడం వలన గుండె తిరిగి పనిచేస్తుందని అన్నారు, ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చని రెండు అరచేతులు చాతి పైన ఒక దానిపై ఒకటి ఉంచి 30 కంట్రెక్షన్స్ ఇచ్చి రెండుసార్లు నోటి ద్వారా శ్వాస అందిస్తూ పల్స్ బ్రీతింగ్ మొదలయ్యే వరకు చేస్తూ 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది జీఎం నరసయ్య, 108 సిబ్బంది నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణులు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి:సిడిపిఓ

మఠంపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త.



గర్భిణీ స్త్రీలు ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సిడిపిఓ వెంకట లక్ష్మీ మ్మ సూచించారు. గురువారం మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో ఉన్న కొత్త దొనబండ తండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అన్ని పోషక విలువలతో కూడిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహార పదార్థాలు అయిన పండ్లు,పాలు,గుడ్లు, మొలకెత్తిన గింజలు, జొన్న రొట్టెలు,ఆకు కూరలు,కూరగాయలు ప్రతి నిత్యము మనం తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకో వాలని అన్నారు.ప్రతినిత్యం ఎదుగుతున్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు కడుపులో ఉన్న బిడ్డకు,తనకు ఎక్కువ మోతాదులో పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. ఏసిడిపిఓ శ్రీలిఖిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నిర్మల, మాజీ సర్పంచ్ విజయబాల నాయక్,కార్యదర్శి నరేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎమ్ లు,ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ (కార్డిఓ పల్మనరీవ్ రెసుసైటేషన్) పై గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉపాధ్యాయుల కు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరికైనా అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన సందర్భంలో ప్రాణా లను కాపాడే విధానం గురించి మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన సిపిఆర్ అంటే ఏమిటి, దాన్ని ఎప్పుడు చేయాలి, ఎవ రైనా అకస్మాత్తుగా గుండె పోటు వచ్చి కుప్ప కూలినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఛాతిపై ప్రెషర్ ఎలా ఇవ్వాలి, అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను ప్రద ర్శనాత్మకంగా చేసి విద్యార్థినిల కు చూపించారు. విద్యార్థిను లు ఆసక్తిగా పాల్గొని సిపిఆర్ ను ప్రాక్టీస్ ను నేర్చుకున్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లా డుతూ "ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరికీ సిపిఆర్ ఎలా చేయాలో నేర్చుకోవడం అవ సరమని చిన్న వయస్సు లోనే ఈ నైపుణ్యం సాధించడం వల్ల భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తం అవుతుంద న్నారు. కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, మైనార్టీ పాఠశాల ప్రిన్సి పల్ రెహానా బేగం, కళ్యాణి, భవాని,ఆరోగ్య కార్య కర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, విజయ శ్రీ స్వరూప ఆశా కార్యకర్తలు సీత వినోద ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. అక్టోబర్ 16 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి మ్మ చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సాయి నాధుని పల్లకి సేవ ఉత్సవము

మేళ్ళచెర్వు అక్టోబర్ 16 ప్రభాత వార్త



స్థానిక శ్రీ షిరిడి సాయి బాబా ఆలయములో గురువారం సందర్భంగా పల్లకి సేవా ఉత్స వములు, అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విషేశ అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ చేయించకపోతే జాబ్ కార్డులురద్దు

మేళ్ళచెర్వు అక్టోబర్ 16 ప్రభాత వార్త



మండలంలోని గ్రామాలలో గురువారం జరుగుతున్న ఉపాధి హామీ కూలీల ఈ కే.వై.సీ ప్రక్రియ కార్యక్రమాలను ఎం.పి.డి.వో ఖాజా అజగర్ అలీ, ఏ.పి.వో. కన్నెకంటి శైలజ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ కే.వై.సి చేయించుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు, ఆధార్ కార్డులు అనుసంధానం చేస్తూ ముఖ గుర్తింపు కను పాపలను యాప్లో నమోదు చేస్తూ జాతియ మస్టర్ పర్యవేక్షణ సంస్థ (యన్.యం.యం.యస్) యాప్ నమోదు ప్రక్రియ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నారని ఉఫాది హామీ కూలీలు పాల్గొని ఈ కే.వై.సి. చేయించుకోవాలని అన్నారు. ఈ కే.వై.సి. చేయించుకోక పోతే జాబ్ కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు మద్దతు ధర పొందవచ్చని పెంచికల్ దిన సహకార సంఘం చైర్మన్ సిద్ధపంగ శీను అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వానాకాలం సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా తీసుకొచ్చి ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు .ఈ కార్యక్రమంలో సహకారసంఘండైరెక్టర్లు రామినేని హరీష్,వల్లం చెట్ల భుజంగరావు, కట్ట సుధాకర్ ,అలవాల శ్రీధర్, రైతులు సంఘ కార్యదర్శి జి వెంకన్న సంఘ సిబ్బంది పాల్గొన్నారు

# పరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయాలి

– మెనూ ప్రకారం భోజనాలు ఉండాలి
– జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** పరిశుభ్ర వాతావరణంలో వంటలు తయారు చేయాలని, మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాల ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు.ప్రతిరోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య తెలుసుకొని పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులును



కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని,సబ్జెక్టులలో వెనక బడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసు లు నిర్వహించాలన్నారు.ఈ విద్యా సంవత్సరంలో కూడా 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని, మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 200 మందికి సైకిల్స్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పదవతరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధంకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

**ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 18న బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని బిసి సంఘం రాష్ట్ర కన్వీనర్ కవిడే మహేందర్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ అఖిల పక్షం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు మార్గా దర్శకాలకు విద్దూరమని అన్నారు. బీసీల నోటికాడి ముద్ద లాక్కోవడమేనని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ సడలింపుకు అవకాశం ఉందని గుర్తు చేశారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో సముచిత వాటా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని అన్నారు.42 శాతం రిజర్వేషన్లను తగ్గించి ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఏమాత్రం నిశ్శబ్దంగా ఉండబోమని



అన్నారు రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఐక్యతను చాటుతూ ఈ బందును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు, మంగ నర్సింహులు, చెక్క వెంకటేష్,ఆర్. జనార్దన్,జంపాల దశరథ,పాపట్ల నరహరి,పుట్ట మల్లేష్,దయ్యాల సంపత్,కందుల శంకర్, తుంగ కుమార్,పూల నాగయ్య, బాలరాజు,శ్రీశైలం, ఆదవయ్య,ఉప్పలయ్య, బైరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రావు గురువారం పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయనే విషయాన్ని తెలుసుకుని నిర్మాణ దశలో దశలో వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయిన ఇంటిని పరిశీలించారు.ఇప్పటి వరకు రెండుబిల్లులు అకౌంట్‌లలో జమ అయ్యాయాఅని అడిగి తెలుసుకు న్నారు.స్లాబ్ వేసిన తరవాత ఫోటోతీసారా అని అడిగారు. మిగిలిన బిల్లులు కూడా వెంటనే వస్తాయని,మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు.

## రాజపేట మండలం క్రికెట్ ప్లేయర్స్ సాయం

**రాజపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన క్రికెట్ ప్లేయర్ పెంట నాగరాజు గురువారం మృతి చెందాడు.రాజపేట మండలం క్రికెట్ ప్లేయర్స్ అందరూ కలసి నాగరాజు కుటుంబానికి 11,800 రూపాయలు ఆర్థిక సహాయం అతని కుటుంబానికి అందచేశారు.కుటుంబాన్ని పరామర్శించారు.

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**తుర్కపల్లి ,అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లవుడియా రాజు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయని,పాఠశాలలు మండల కేంద్రం పేరుతో ఉన్న మండల కేంద్రానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని,విద్యార్థులు కాలినడకన ఆటోలలో ప్రైవేట్ వాహనాల్లో పాఠశాలకు వెళ్తున్నారని, పాఠశాలకు సమయానికి వెళ్లలేక పోతున్నారని విద్యార్థులు చాలా ఇబ్బం దులకు గురవుతున్నారని అన్నారు.గ్రామాల నుండి వచ్చే బస్సులు సమయా నికి రాక పాఠశాలకు సమయానికి వెళ్లలేని దృష్టి ఎదుర్కొంటున్నారని అన్నారు.గతంలో బొమ్మల రామారం మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు లేక ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేస్తున్న ఇద్దరు విద్యార్థులను హాజీపూర్ ఘటనలో అత్యాచారం చేయడం జరిగిందని అన్నారు.కావున ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ జగన్,నాయకులు మోహన్,నితిన్,రాజశేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.






## కుష్టు వ్యాధి పై అవగాహన

**రాజాపేట,అక్టోబర్16,ప్రభాతవార్త:**



రాజాపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల,గురుకుల పాఠశాలలో విద్యార్థుల కు గురువారం జిల్లా న్యూక్లియస్ టీమ్ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కుష్టు వ్యాధి లక్షణాలు,వ్యాధిని గుర్తించడం, చికిత్స గురించి విపులంగా వివరించి విద్యార్థులందరిని పరీక్ష ించారు. కుష్టు వ్యాధిలక్షణాలు ఉన్నవారేవరైన (మల్టి డ్రగ్ తెరఫీ)ద్వారా చికిత్స పొందినచో వ్యాధి నయము అవుతుందని,ప్రభుత్వ అస్పత్రు ల ద్వారా ఉచితంగా మల్టి డ్రగ్ తెరఫీ అందించనున్నట్టు తెలిపారు.వ్యాధి అనుమానిత లక్ష ణాలు ఉన్నవారు స్థానిక ఆశ,వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరుతూ అవగాహ న కల్పించి వ్యాధి సంపూర్ణ నిర్మూలనకై ప్రతి ఒక్కరు తెల్సుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో రాజపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు తడక రాజు, అనురాధ, వేణు ప్రసాద్,రాజాపేట్ వైద్యధికారి మోసెస్ రాజ్, మండల విద్యాధికారి చందా రమేష్, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్స్ రాములు,అనిత, మాధవి,రమేశ్ నాయక్, ప్రేమలత, విజయలక్ష్మి, ఉపేందర్,అనిత, జయశ్రీ పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ గా బజ్జూరి రవి నియామకం

**ఆలేరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



ఆలేరుకు చెందిన బజ్జూరి రవి ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేష న్ యాదాద్రి-భువనగిరి జిల్లా ఇన్చార్జి గా కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. గురువారం ఈ సందర్భంగా బజ్జూరి రవి మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, చైర్మన్ కల్వ సుజాత ఇచ్చిన అవకాశం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ సహకరించాలని కోరారు.రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్,బజ్జూరి రవిని అభినందించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై అశోక్

**మోటకొండూర్, అక్టోబర్ 16,ప్రభాతవార్త:** మోటకొండూర్ మండల ప్రజలు వాట్సప్, టెక్స్ట్ మెసేజ్ రూపంలో వచ్చే లింకుల పై అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజలకు సైబర్ నేరాల పై, దొంగతనాల పైఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మీ ఆధార్ నెంబర్లు, పాన్ నెంబర్లు,బ్యాంకు ఎకౌంటు నెంబర్స్,మీకు సంబంధించిన వివరాలు కొత్తనెంబర్ నుంచి వచ్చే కాల్స్ లిఫ్ట్ చేసి చెప్పకండి. లక్కీ డ్రా, పండగ ఆఫర్స్, ఆధార్ అప్డేట్ కేవైసీ కోసం, అంటూ సైబర్ నేరగాళ్లు మోస పూరిత లింకులను,ఏపీకే ఫైల్సను ఇన్ స్టాల్, పలు లింక్‌లు క్లిక్ చేయవద్దని సూచించారు.వీటిని ఓపెన్ చేస్తే ఖాతాల్లో డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేస్తారన్నారు. పండుగలకు, ఫంక్షన్లకు ఊరికి వెళ్లే క్రమంలో పక్కింటి వాళ్ళ గాని పోలీసు సిబ్బంది గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు.కొత్త నెంబర్ల నుంచి వచ్చే మెసేజెస్ లు చూడొద్దని ఫోన్లు కూడా లిఫ్ట్ చేయొద్దని తెలిపారు.ఏదో విధంగా ప్రజలు మోసపోతూనే ఉన్నారని అలాంటి సంఘటనలు ఇకపై జరగకూడదని ప్రజలకు సైబర్ నేరాల పై దొంగతనాల పై పలు సూచనలు సలహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**పెన్ పహాడ్ తహసిల్దార్ దారావత్ లాలు నాయక్**

*పెన్ పహాడ్, అక్టోబర్ 16 ( ప్రభాతవార్త )*

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పెన్ పహాడ్ తహసిల్దార్ ధరావతులాలు నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతరం గ్రామంలోని నారాయణ గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ , సొసైటీ చైర్మన్ నాతాల జానకి రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17 కు మించకుండా ఉండాలని బాగా ఎండబెట్టి తాలు మట్టి పెళ్ళలు లేకుండా చూడాలని, తూకం వేసి ఆన్లైన్‌లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎ గ్రేడ్



మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్న రకం దాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్, సొసైటీ చైర్మన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, సీఈవో సైదులు, జగదీశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, శంకర్, రామిరెడ్డి, బజార్, శ్రీను, పద్మ, శ్రీనివాస్,ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దందాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ ఫౌండర్ సొసైటీ అధ్యక్షుడు కూనపురెడ్డి సంతోష్**

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**




అక్రమ దందాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు కూనపురెడ్డి సంతోష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీఐ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేనంటే నచ్చని వారే నాపై కావాలని విమర్శలు చేస్తున్నారని బుధవారం సూర్యాపేట పట్టణం చెందిన ఓ విలేఖరి నాపై అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సాప్ గ్రూప్ లలో మెసేజ్ లు పంపించాడని వాపోయారు. అధికారులు, సంస్థల నుంచి సమాచారం రాబట్టేలా కొంతమందితో కలిసి ఆర్టీఐ సొసైటీ ఆర్టీఐ యాక్ట్ 2005 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీని ఏర్పాటు చేశామని తెలిపారు. మా సొసైటీ ద్వారా ఏ ప్రభుత్వాధికారి నుంచి అయినా సమాచారం రాబట్టే హక్కు తమకు ఉందని సమాచారం ఇవ్వని వ్యక్తులపై ప్రభుత్వ కార్యాలయాలు తప్పులు చేస్తున్న అధికారులపై సెక్షన్ 44 (3) ప్రకారం సెక్షన్ 20 క్లాస్ (1) లేదా 2 కింద ఉన్నత న్యాయస్థానం ద్వారా చర్యలు తీసుకునే విధంగా న్యాయస్థానం ద్వారా ముందుకు వెళ్తామని తెలిపారు. ఇదే క్రమంలో ఏ ప్రభుత్వ అధికారైన నాకు డబ్బులు ఇచ్చినట్టు నిరూపిస్తే నేను దేనికైనా రెడీ అని, ఇటీవల కొంతమంది నకిలీ విలేకరులు ప్రభుత్వ అధికారులను బెదిరించి, డబ్బులు వసూలు చేయడం పరిపాటి అయిందని మరి కొంతమంది ఉన్నతాధికారిని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఇసుక తరలించుకొని భవనాలు నిర్మించుకున్నారని కొంతమంది వ్యాపారస్తులు ప్రభుత్వ అధికారులను బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తామని డబ్బులు తీసుకొని వారికి పాసు బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే విషయంపై ప్రశ్నించేందుకే నాపై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. ఓ విలేకరి యాడ్స్ పేరుతో దొంగ బిల్లులు ఇస్తూ లక్ష రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. నాపై ఆరోపణలు చేసిన వ్యక్తిపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు

*.సూర్యాపేట టౌన్, అక్టోబర్16, ప్రభాతవార్త*

:బీసీ రిజర్వేషన్ల సాధన వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ధర్మ భిక్షం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమముగా ముందుకు సాగాలన్నారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చునని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు కేంద్రపై




ఒత్తిడి తేవటాని ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటం వల్లనే రిజర్వేషన్ అమలు కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దేశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, పల్స రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి.**

*.నూతనకల్.. అక్టోబర్ 16ప్రభాతవార్త*

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు.గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని యడవల్లి,తాళ్ల సింగారం, చిల్పకుంట్ల,వేంకేపల్లి, ఎర్రపహాడ్,దిర్సనపల్లి, అలుగునూరు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోడు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకుఏ 2389, బి 2369 రూపాయల మద్దతు ధరను అందిస్తున్నట్లు వారు తెలిపారు.దీనితో పాటు సన్నరకం ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తున్నట్లు వారు తెలిపారు.రైతులకు ఉచిత కరెంటు,రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తీసుకురావడంతోపాటు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని టార్పలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపిఎం వెంకట్రెడ్డి, సిసి సునీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జటంగి లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి, పాండవుల లింగయ్య, జటంగి గణేష్ పల్స లింగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసులు అశోక్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూగులోతు కృష్ణా నాయక్ బాణాల సుదర్శన్ రెడ్డి, సురగంటి చంద్రారెడ్డి, కొల్లు జనార్దన్ రెడ్డి, లింగాల వెంకన్న గౌడ్, అనంతుల నాగలింగం,ఇరుగు శ్రీరాములు, జటంగి గణేష్ యాదవ్,దయాకర్ రెడ్డి,అయోధ్య,లింగారెడ్డి, సైరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎలిపెద్ది రవి, పిల్లలమర్రి అశోక్,ఆయా శాఖల అధికారులు,రైతులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్.

*తిరుమలగిరి అక్టోబర్ 16 ప్రభాతవా*



తిరుమలగిరి మండలంలోని రాజన్న కోక్యానాయక్ తండ, మామిడాల, జలాల్పురం వెలిశాల గ్రామాలలో ఐకెపి కేంద్రాలను తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు దళారీలకు ధాన్యం విక్రయించకుండా ఐకెపి కేంద్రాలలో విక్రయించాలని ఆమె చెప్పారు. ప్రభుత్వ మద్దతు ద్వారా క్వింటాల్ కు ఏ గ్రేడ్ రూ.2389లు, బి గ్రేడ్ రూ.2369 లు విక్రయించాలని చెప్పారు. రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకొచ్చి ధ్నాన్య విగ్రహించుకోవాలని చెప్పారు. సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలు బోనస్ కూడా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌ఏ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తహసిల్దార్ హరిప్రసాద్, ఏవో నాగేశ్వరరావు ఎపిఎం లక్షి ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ కార్యనిర్వాహన అధ్యక్షులు జమిలాల్ వేణురావు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడు భాస్కర్ పత్య పురం సుధాకర్ వంశీ రైతులు, కమిటీ నిర్వాహకులు, వివోఏలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

*సూర్యాపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

పేకాట ఆడుతున్న అరుగురిని అరెస్టు చేసిన సంఘటన చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి బీబీగూడెం శివారులో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న వ్యక్తులు సుంకరి సైదులు,కలకోట్ల రవి, పడిదల గురువయ్య, పడిదల సైదులు, కొదమగుండ్ల నగేష్,ఏదాసు నాగయ్య లను అదుపులోకి తీసుకుని వారి నుంచి మూడు వేల రూపాయల నగదు,ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చివ్వేంల ఎస్ ఐ మహేష్ తెలిపారు.

## చిత్రలేఖనం పోటీల నిర్వహణ

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్16(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ లో ఈరోజు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు సుతారపు కిష్టయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు సుతారపు అనిల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం సైదులు, ఉపాధ్యాయులు పురుషోత్తం సైదులు వెంకటేశ్వర్లు శంకర్ రమేష్ మల్లిక జ్ఞానేశ్వరి చిత్రకళ టీచర్ వెంకట్ శ్రీను జలంధర్ పాల్గొన్నారు

చౌటుప్పల్ వార్త



# దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి

మద్దెపురం రాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

*గుండాల ,అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

గుండాల మండలంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిరక్ష ్యంగా వ్యవహారిస్తున్నాయని విమర్శించ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు రూ. 500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిరక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్ధం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# వృథా నీటిని చెరువులు, కుంటలకు చేర్చిన రైతుల కృషి అభినందనీయం



*చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి చెరువు పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చిన నీటితో పూర్తిగా నిండిపోయి వృథాగా వెళ్ళే నీటిని కాల్వల ద్వారా సమీప గ్రామాల కుంటలు, చెరువులకు చేర్చిన రైతుల కృషి అభినందనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో అలుగు పారుతున్న పెద్దచెరువును స్థానిక రైతు సంఘం నాయకులతో కలిసి వారు గురువారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పిలాయిపల్లి కాల్వ ద్వారా పెద్దకాపర్తి చెరువులోని వచ్చిన నీటితో చెరువు నిండిపోయి నీరు వృథాగా పోతుంది. గమనించిన రైతు సంఘం ప్రతినిధులు ఆరెగూడెం, మొర్సుగూడెం, చిన్నకాపర్తి గ్రామాలకు చెందిన సప్పిడి చంద్రారెడ్డి, పిశాటి జాన్ రెడ్డి, మురాల నర్సింహా, ఆవుల శ్రీను, గట్టు సుదర్శన్ రెడ్డి, రూపని శోభన్ బాబు సహకారంతో కాల్వలు ఏర్పాటు చేయించి, నీటిని కుంటలు, చెరువులకు చేర్చారు. దీంతో ఆయా గ్రామాల్లోని కుంటలు, చెరువులు పూర్తిగా నిండిపోయి, వ్యవసాయ రంగానికి ఉపయోగకరంగా మారాయని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు కూడా స్పందించి, వివిధ గ్రామాల్లోని చెరువులు, కుంటలకు వెళ్లే కాల్వలకు మరమ్మత్తులు చేయించి, రైతులకు సాగునీటిని సమయానికి అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కోనేటి రాములు, రైతు సంఘం నాయకులు రూపని ఇద్దయ్య, ఈరమళ్ళ వెంకన్న, శిరస్సు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, లోడే విష్ణుమూర్తి, మామిడి గణేష్, దేశపాక సైదులు, నర్సింహా, మెట్టు శ్రీశైలం, అంజయ్య, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు సామాజిక హక్కు అక్టోబర్ 18 బంద్ ను జయప్రదం చేయండి

బి.సీ అడ్వకేట్ జే ఏసీ

*నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 16 :*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటున్న ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా అక్టోబర్ 18 తెలంగాణ బంద్ ని జయప్రదం చేయాలని బీసీ న్యాయవాదుల జేఏసీ బాధ్యులు జెనిగల రాములు, గిరి లింగయ్య గౌడ్, విజ్ఞప్తి చేశారు. అట్టి బంద్ కు సంబంధించిన సంబంధించిన పోస్టర్ ను బి.సి అడ్వకేట్ జేఏసీ అధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అంటేనే కుల పునాదుల మీద నిర్మితమైన వ్యవస్థ అన్నారు.కాబట్టి ఆ వైపుగా జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణలో ఉద్యమం కొనసాగుతుందన్నారు.ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం ఒక ప్రజాస్వామిక బద్ధమైన సూత్రమని,.రిజర్వేషన్ల లక్ష ్యం సామాజిక వర్గాల మధ్య సమానత్వం సాధించడమే తప్ప సామాజిక వర్గాల లోపల అసమానత్వం సాధించడం కాదన్నారు.రిజర్వేషన్లకు సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్ణితమైనటువంటి పరిమితి విధించలేదన్నారు. పలు సందర్భాలలో ఆయా రాష్ట్రాలలోని హైకోర్టులలో ను,కేంద్రంలోని సుప్రీం కోర్టు లో జరిగిన వాదనల ద్వారా గీసిన సరిహద్దు గీతలు ఉన్నాయని, ఆ గీతలను దాటి రిజర్వేషన్లను పెంచిన సందర్భాలు ఉన్నాయన్నారు.మొత్తంగా తెలంగాణ ప్రభుత్వం ఒక దృఢ సంకల్పంతో రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపడం జరిగిందన్నారు. ఈ రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా ఏకపక్షంగా ఆమోదం తెలిపినాయన్నారు.తెలంగాణలోని బుద్ధి జీవులు విద్యావంతులు మేధావులు మొత్తంగా తెలంగాణ సమాజం స్వాగతించిందన్నారు.కాని జరగాల్సిన ప్రక్రియను జరగకుండా కొంతమంది వ్యక్తులు మరియు కొన్ని స్థాయిలలో కొన్ని శక్తులు అడ్డుపడుతున్నాయన్నారు.రిజర్వేషన్లు సమాన అవకాశాలకు మినహాయింపు కాదని సమాన అవకాశాలకు ఒక సాధనమని గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్నదన్నారు. 42!! బి.సీ రిజర్వేషన్ల పెంపు దిశగా వివిధ రూపాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి పెంచడానికి స్పష్టమైన కార్యాచరణతో ఉద్యమం కొనసాగుతుందన్నారు.అందులో భాగంగా అక్టోబర్ 18న తెలంగాణ బంద్ కు వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందన్నారు.కావునా ఈ బృహత్తమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అక్టోబర్ 18 బంద్ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించాల్సిందిగా ప్రతి ఒక్కరిని పేరు పేరున విజ్ఞప్తి చేస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జి.జవహ్రలాల్,నేతి రఘుపతి,ఎండి నజీరుద్దిన్, వేములకొండ సత్తయ్య, లింగంపల్లి సురేష్, జలేంధర్,పజ్జూరి స్వామి గౌడ్,పందుల సైదులు,ఇందిర,ఏ.ఐలయ్య,ముత్యాల నరసింహ, బి.శ్రీనయ్య,అప్రోజ్ ,వంశీ,ప్రేం సుందర్,కంచనపల్లి రవీందర్, శంకర్ బాబు,జోగు నగేష్,యాదగిరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి

పదవ తరగతి విద్యార్థులతో డిఇఓ

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 16*

పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి గత సంవత్సరం కంటే మెరుగైన ఉత్తీర్ణత సాధించుట కోసం ముందస్తుగా ఈ సంవత్సరం ప్రత్యేక తరగతులు అక్టోబర్ మాసం నుంచే నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం నార్కట్ పల్లి మండలంలో ని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక తరగతుల ప్రాణాలికను పరిశీలించారు. ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందజేశారు. విద్యార్థులకు జరగబోవు 10వ తరగతి పరీక్షలను సమర్థవంతంగా ఎలా ఎదురుకోవాలని, 10/10 ఎలా సాధించాలనే అంశంపై పలు సూచనలు అందజేశారు. మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరుని పరిశీలించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెనూ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ. నీరజ, హేమలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి పదవ తరగతి విద్యార్థులతో డిఇఓ

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 16*

పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి గత సంవత్సరం కంటే మెరుగైన ఉత్తీర్ణత సాధించుట కోసం ముందస్తుగా ఈ సంవత్సరం ప్రత్యేక తరగతులు అక్టోబర్ మాసం నుంచే నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం నార్కట్ పల్లి మండలంలో ని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక తరగతుల ప్రాణాలికను పరిశీలించారు. ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందజేశారు. విద్యార్థులకు జరగబోవు 10వ తరగతి పరీక్షలను సమర్థవంతంగా ఎలా ఎదురుకోవాలని, 10/10 ఎలా సాధించాలనే అంశంపై పలు సూచనలు అందజేశారు. మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరుని పరిశీలించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెనూ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ. నీరజ, హేమలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 18న రాష్ట్ర బందు జయప్రదం చేయాలి

..అరూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీసీ బంద్ పోస్టర్ ఆవిష్కరణ.

*ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 16*



నకిరేకల్ పట్టణంలోబిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు నకిరేకల్ ఆరూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.బీసీ బంద్ పోస్టర్ను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బిసి జెయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్, ఓ బి సి రాష్ట్ర కార్యదర్శి నూనె కోటి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గజ్జి రవి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు, సిపిఎం నాయకులు ఏర్పుల రాజేశ్వర, బి సి పి, నాయకులు బొల్లికొండ లింగయ్య, బి ఎం ఎస్ జిల్లా కన్వీనర్ చెడుపల్లి కాశీరాం, వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్వ నరసింహ, అఖిలభారత రైతుకూలి సంఘం నాయకులు మామిడి ఎల్లయ్య,ధర్మసమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాతాకుల ఎంకన్న,బీసీ యువజన సంఘం నకిరేకల్ నియోజవర్గ అధ్యక్షులు గోగికార్ పరమేష్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మేడిపల్లి సైదులు, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకన్న, బీసీ విద్యార్థి సంఘం నకిరేకల్ నియోజవర్గ అధ్యక్షులు నితిన్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు శివ,బీసీ విద్యార్థి సంఘం టౌన్ ప్రెసిడెంట్ చిట్ల బాలరాజు, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఇంచార్జ రామ్మూర్తి యాదవ్ ,ధర్మసమాజ్ పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకులు కందికంటి అంజయ్య, తదితరులు బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించబోయే తెలంగాణ బంద్ 18ని జయప్రదం చేయాలని కోరుతూ తమ యొక్క సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## శ్రీరామ్ సాగర్ రెండో దశ కాల్వ పేరును ఆర్డిఆర్ పేరు పెట్టడం విరమించుకోవాలి

*తుంగతుర్తి. అక్టోబర్ 16.(ప్రభాత వార్త)*

దామోదర్ రెడ్డి దశదినకర్మకు హాజరై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వ పేరును దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదని వెంటనే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు . గురువారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో బుర్ర శ్రీనివాస్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సాగునీరు తాగునీరు సమగ్రంగా అందాలంటే శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను తీయాలని పార్లమెంటులో బి. యన్ ఎంపీగా ఉన్నప్పుడు పలుసార్లు పోచంపాడు కాలువల ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేసే దాంట్లో స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎనలేని కృషి చేశాడని అందుకే ఈ రెండో దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెడితేనే అది సార్ధకతవుతుందని అన్నారు . వెంటనే ఆ



జీవోను విరవింపజేసే వరకు వామ పక్షవాదులు అభ్యుదయవాదులు ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ ,మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, జోగునూరి సుందర్ రావు, తునికి సాయిలు రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్ ,ఉప్పలయ్య, సిపిఐ నాయకులు కోట రామస్వామి, సి పి యు ఎస్ నాయకులు మట్టపల్లి లింగయ్య, సిపిఎం నాయకులు విష్ణుమూర్తి ,బోనాల వెంకన్న ,ఉప్పుల సోమయ్య ,పాల బిందెల జానయ్య ,కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్16(ప్రభాత వార్త)*



ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఐపీఎస్ గారు అర్వపల్లి మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు, అక్రమ రవాణా నిరోధం, అసాంఘిక చర్యలు నిరోధం, పాత నేరస్తుల కదలికలపై నిఘా, శీటర్స్ పై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి, పారదర్శకంగా పని చేయాలి, బాధితులకు సత్వర అందించాలి అని ఆదేశించారు, నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అన్నారు. బ్లూ కొట్ విధులు, పెట్రో కార్ విధులు ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకుని ప్రాథమికంగా బాధితులకు బరోసా కల్పించాలి సూచించారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపినారు, జట్టుగా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే పోలీసు అనుకున్న విజయాలను సాధించవచ్చు అని ఎస్పీ గారు సూచించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*తుంగతుర్తి . అక్టోబర్ 16.(ప్రభాత వార్త)*

సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డిడబ్ల్యుఓ నరసింహారావు అన్నారు.గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం లో నీ రైతు వేదికలో జరిగిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ,చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణ పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. ఒక కుటుంబం,గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. అనంతరం ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసనలు,




అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు తీసుకొచ్చిన పోషక పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తహసిల్దార్ దయానందం,ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ, సూపర్వైజర్లు కైర్ రున్నీసా బేగం, మంగ, అనురాధ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ రైతులకు మద్దతుగా కలెక్టరేట్ ముందు దీక్ష




*భువనగిరి రూరల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త*

:త్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష, వంట వార్పును విజయవంతం చేయాలని సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని సిపిఐఎం కార్యాలయంలో మాట్లాడుతూ నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా జిల్లాలోని త్రిబుల్ ఆర్ పరిధిలోని అన్ని మండలాల రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలు వినిపించాలని కోరారు. త్రిబుల్ ఆర్ వెంట రైల్వే లైన్ ప్రతిపాదన ఉన్నదని హైదరాబాద్ కు అనుకొని ఉన్న మన జిల్లాలో భూమి ధర ఒక ఎకరానికి కోట్లల్లో విలువ చేసే భూములకు నామాత్రంగా లక్షల్లో నష్టహరితహారం ఇచ్చి రైతులను శాశ్వతంగా భూమి నుండి దూరం చేసే ప్రయత్నాలు విరమించుకొని ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అలాట్మెంట్ మార్చుతామని ఓటు వేయించుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. ఆలేరు,భువనగిరి,మునుగోడు ఎమ్మెల్యేలు భూనిర్వాసితుల పక్షాన పోరాడి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు పాత అలైన్మెంట్ ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో మొదటగా నిర్ణయించిన అలైన్మెంట్ అమలు చేయాలని రైతుల తరఫున సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. అలాయింట్మెంట్ మార్చని పక్షంలో రైతులతో భూములు కోల్పోయిన ప్రజలతో మమేకమై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్,వల్దాస్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



*గుండాల, అక్టోబర్ 16 .(ప్రభాత వార్త)*

రిజర్వేషన్లకు భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. గుండాల మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయాన్ని సిపిఐ స్వాగతిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీసీలకు సముచిత హక్కులు కల్పించడంలో బిజెపి ద్వంద్వ వైఖరిని అవమానకరమని పేర్కొన్నారు.అలేరు నియోజకవర్గ అభివృద్ధి విషయాన్నీ ప్రస్తావిస్తూ, గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మలచి సాగునీరు అందించేందుకు మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి పోరాటం చేశారని, నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీరు అందిస్తామని కోట్ల రూపాయలు ఖర్చు చేసి పనులను మధ్యలో వదిలేశారని, వెంటనే కాల్వల నిర్మాణ పనులను పూర్తి చేసి రైతులకు నీరు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, అర్హులైన వారికి పెన్షన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగే రాష్ట్ర బంద్‌కు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడ చందయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల నాయకులు దయాకర్ రెడ్డి, బక్కయ్య, గుర్రం మోహన్ రెడ్డి, ఉప్పల కొమురయ్య, జోసెఫ్, ఆర్. యాదయ్య, శ్రీను, బత్తుల కృష్ణ, హరి, శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే మహిళలకు ఆరోగ్యం

**జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి కృష్ణవేణి**

*చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

:పోషకాహారం తీసుకుంటేనే మహిళలు ఆరోగ్యకరంగా ఉంటారని, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి (డీడబ్ల్యూఓ) కృష్ణవేణి అన్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకుని గురువారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన, పుట్టినరోజు కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోషకాహారం, రక్తహీనత మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, విద్యా కార్యక్రమాలు మహిళల, పిల్లల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. గర్భిణులు సమయానికి పోషకాహారం తీసుకోవడం, వైద్య సలహాలను పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువును జన్మనివ్వొచ్చని తెలిపారు. సమతులమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటారని చెప్పారు. అనంతరం గర్భిణీలకు పూలు, పండ్లు, చీరలు మొదలైనవి అందజేసి గాజులు తొడిగి సామూహిక సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన చేశారు. పలువురు చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా బాలామృతంతో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేయించి వేడుకలు నిర్వహించారు. అంతకుముందు అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి సహకరించిన దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్వైజర్లు నాగమణి , సునీత, శివేష , యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు రేణుక, అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మి మ్మ, నాగేంద్ర, హెచ్ఎంలు అరుణ, శ్రీనివాస్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

*మిర్యాలగూడ. అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా గల కాంగ్రెస్ పార్టీ పటిష్టత పాటుపడిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, పై స్థాయిలో పైరవీ లు చేసుకొని దిగుమతి అయినా ( ప్యా రాచూట్ ) నాయకులకు పార్టీలో పదవులు రావని ప్రజా బలం ఉన్న నాయకులకే పార్టీలో పదవులు వస్తాయని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపికలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయం రాజీ భవన్ లో సంగతన్ సృజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ నిరంతరం పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు అందరి ఏకాభిప్రాయంతో పదవులు వస్తాయన్నారు. పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడితో పాటు ఇతర కార్యవర్గంలో సామాజిక న్యాయం ప్రాతిపదికన పదవులు వస్తాయని, అందుకు ఎలాంటి పైరవీలు అవసరం లేదన్నారు. కమిటీలలో ప్యారా చూట్ లకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఉయ్యాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని అందుకు నిదర్శనం ఎమ్మెల్యే అభ్యర్థులు 50 వేల పైచిలుకు, ఎంపీ అభ్యర్థులు మూడు నుండి ఐదు లక్షల ఓట్లతో గెలవటమే నిదర్శనమన్నారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల



విజయానికి కృషిచే యాలన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి విచ్చేసిన వారికి కమిటీల్లో అవకాశం ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి,టి పి సి సి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, మహబూబ్ అలీ, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పొ దిల శ్రీనివాస్, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సి రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, జానీ, చల్ల వెంకన్న యాదవ్, చిలుకూరి బాలు, పొదిల వెంకన్న యాదవ్, సలీం, ఆరిఫ్, ఆవుల దేవేందర్ రెడ్డి, అజారుద్దీన్, ఆంగోతు చక్రినాయక్, నాగరాజు యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, జోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ గుర్తింపు కార్డులను సమర్ధవంతంగా పంపిణీ చేయాలి

*భువనగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్లను గుర్తించి, వారి వయస్సుకు తగిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేయడంతో పాటు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల



అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎలక్షన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సేవా సంఘం (ట్రెసా) జిల్లా కార్యవర్గ ఎన్నిక

*భువనగిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెసా జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలు ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల సమాఖ్య (జేఏసీ) , తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (టిఎన్‌జీఓ) జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్ , తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చికూరి జగన్మోహన్ ప్రసాద్ , ప్రధాన ఎన్నికల అధికారి నారాయణరెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులుగా నిరంజన్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ ఎన్నికలలో, కలెక్టర్ కార్యాలయ ్ర లో తహసీల్దార్గా పనిచేసే ఎం. కృష్ణ జిల్లా ట్రెసా అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా ఆర్. శ్రీకాంత్ ,జిల్లా కార్యదర్శిగా జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.డి. లాయక్ అలీ, సి.హెచ్. శోభ లు



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం పదకొండు మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు. నూతన ట్రెసా జిల్లా అధ్యక్షుడు యం. కృష్ణ గారు మాట్లాడుతూ, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, రెవెన్యూ సిబ్బందికి సక్రమ సమన్వయం కల్పించే వేదికగా ట్రెసా సేవలు అందిస్తుందని తెలిపారు.

## ఆర్జీలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



*భువనగిరి అక్టోబర్ 16 ప్రభాతవాజ్తిల్లా*

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు యధావిధిగా ఈ గురువారం కూడా తన గ్రీవెన్స్ సెల్‌లో ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తన ఛాంబర్‌లో వ్యక్తిగతంగా పలువురు పౌరులను కలుసుకుని వారి సమస్యలను విన్నారు. ఆత్మకూరు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మచ్చ రాములు అనే వ్యక్తి తన ఇద్దరు కుమార్తెలు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాశారని, కానీ వారికి సీట్లు రాలేదని వివరించి, సీట్లు కల్పించాలంటూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కి ఫోన్ చేసి సీట్లు కల్పించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే గుండాల మండలం బూరుజుబావి గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోరు బావి వేశారనే ఫిర్యాదు అందడంతో, కలెక్టర్ వెంటనే సంబంధిత డీపీఓకి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజల అర్జీలపై తక్షణమే స్పందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని సంతరించుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు, ఈ సందర్భంగా అధికారులు ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.

## వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలపడానికి సి పి ఆర్ కార్డియోపల్మనరి రీససిటేషన్

.కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*.సూర్యాపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

గుండె పని చేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలపడానికి సి పి ఆర్ కార్డియోపల్మనరి రీససిటేషన్ అత్యవసరం అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం కలెక్టరెట్ సిబ్బందికి సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. గుండె పని చేయకుండా ఆగిపోయి శ్వాస తీసుకోకుండా స్పృహ కోల్పోయిన వ్యక్తులకు మాత్రమే సి పి ఆర్ విధానం ఉపయోగించాలని గుండె పోటు కు ఈ విధానము ఉపయోగించారాదని సూచించారు. ఇటీవల గుండె పనిచేయకుండా ఆగిపోవటం లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని అలాంటి సమయంలో సి పి ఆర్ పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కల్గి ఉండాలని తద్వారా ఎవరైనా ప్రమాదం లో ఉంటే వెంటనే స్పందించి సి పి ఆర్ చేస్తే ప్రాణాలు కాపాడిన వారు అవుతారని తెలిపారు. సి పి ఆర్ చేసేటప్పుడు వ్యక్తి లను బట్టి ఛాతి పై ఒత్తిడి చేయాలని, ఎక్కువ ఒత్తిడి చేయకూడదని స్పష్టం చేశారు. తదుపరి వైద్యులు సృజన, శరణ్య సి పి ఆర్ ఎలా చేయాలో అందరికి అర్థం అయ్యేలా ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, కలెక్టరెట్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## అలుగుపారుతున్న చిన్నకాపర్తి చెరువులు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని కోమటికుంట, పెద్ద చెరువులు పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చిన నీటితో నిండిపోవడంతో అలుగు పోస్తున్నాయి. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆనందం వ్యక్తం చేస్తూ గురువారం ఆగ్రామంలోని పెద్దచెరువు వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలతో పాటు పలువురు నాయకుల చిత్రాలతో కూడిన ప్లెక్సీకి క్షీ రాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిలాయిపల్లి కాల్వ నీటితో చెరువులు నిండడం ద్వారా భూగర్భ మట్టాలు పెరుగుతాయని చెరువు కింద ఉన్న ఆయకట్టులో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందన్నారు. కాలువ పునరుద్ధరణకు మంత్రి, ఎమ్మెల్యే చూపిన కృషి అభినందనీయమన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ చెరువులు నిండిపోయి అలుగు పారడంతో ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఇందుకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వీరేశంలకు గ్రామ ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, మాజీ వార్డు సభ్యుడు మామిడి నగేష్ గౌడ్ నాయకులు రుద్రారపు లక్ష్మణ్, మెట్టు పరమేష్, బక్కతట్ల వెంకన్న, పెరక ఈశ్వరయ్యా, వరికుప్పల ఎల్లయ్యా, దేవరకొండ అనంత చారి, బాజ నర్సింహా, బుసిరెడ్డి రఘువీర్ రెడ్డి, మల్యాల నరేందర్, రెడ్డిమల్ల యాదయ్యా, బీరం అంజిరెడ్డి, అంతటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు జరిగిన అన్యాయానికి బిజెపి నైతిక బాధ్యత వహించాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు**

**మునగాల,అక్టోబర్ 16, ప్రభాతవార్త:** బీసీలకు జరుగుతున్న అన్యాయానికి బిజెపి పార్టీ నైతిక బాధ్యత వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో ఇటీవల హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల ఇచ్చిన స్టే కు కారణమైన బుట్టం మాధవరెడ్డి వేసిన పిల్ యొక్క ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల లో బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గానే మిగిలారే తప్ప కనీసం స్థానిక సంస్థల్లో కూడా పోటీ చేసే స్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 33 గా ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 22 శాతం తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఘనత వహించిన పార్టీగా అవతరించిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించి శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆ బిల్లును తొక్కి పెట్టి బీసీలకు తీరని ద్రోహం చేశారని తెలిపారు...బీసీ జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 18న జరిగే తెలంగాణ బంద్ లో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.విద్యార్థులు యువజనులు మహిళలు అధిక సంఖ్య లో 18వతేదీ బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మునగాల మండల సిపిఐ కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈనెల 18 జరగనున్న తెలంగాణ బందుకు భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని భవిష్యత్తులో బీసీలు చేయబోయే ఉద్యమాలకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధనసమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పరుశురాములు, కామల్ల. నరసయ్య ఉప్పల.పిచ్చమ్మ ఇంటూరి సైదులు,ఎల్ నరసయ్య, బెల్లంకొండ. రమేష్,దేశగాని.శ్రీను,కీర్తి రామారావు గద్దం వెంకన్నతదితరులు పాల్గొన్నారు.




## 40 ఫీట్ల రోడ్డు విస్తరణకే సమ్మతి

**-జిల్లా కలెక్టర్ కు రోడ్డు బాధితుల అధ్యక్షుడు కోకల రవీందర్ , కార్యదర్శి బడుగు మల్లేశం బృందం వినతి**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్ట ప్రధాన రహదారి నుండి శ్రీ పాత లక్ష్మీ నరసింహస్వామి కొలువైన పాతగుట్ట రహదారిని నలభై ఫీట్ల విస్తరణతోనే అభివృద్ధి పరచాలని ఆ ప్రాంత రోడ్డు బాధితుల సంఘం అధ్యక్షుడు కోకల రవీందర్, కార్యదర్శి బడుగు మల్లేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించామని తెలిపారు. స్థలాలు, ఇండ్లు కోల్పోయే వారం దరికి గతంలో టెంపుల్ రోడ్డు విస్తరణలో అనుసరించిన విధంగానే తమకు కూడా సహాయ, పునరావాసం, నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. 15వ తేదీ నాటి సమావేశంలో రోడ్డు బాధితులం అంతా 40 ఫీట్ల రోడ్డు విస్తరణకు ఏకగ్రీవంగా అంగీకరించామని..అయితే కొన్ని పత్రికలలో 50 ఫీట్లు నిర్ణయించినట్లుగా సమాచారం అందింది అన్నారు.యాదగిరిగుట్ట ప్రధాన రహదారి నుండి పాత గుట్ట దేవాలయం వరకు సిమెంటు రోడ్డు వే యాలని తాము ప్రభుత్వానికి విన్నవించామన్నారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారుల నుంచి వత్తిడి వస్తోందని...ఇంతవరకు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని..విషయం తెలుసుకున్న తమ కుటుంబాల వృద్ధులు, మహిళలు, పిల్లలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని కూడా వారు లిఖితపూర్వకంగా కలెక్టర్ కు తెలియజేశామన్నారు.బాధితులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మా ఇబ్బందులను మా పరిస్థితులను ప్రభుత్వానికి విన్నవించే అవకాశం కల్పించాలని అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలువురు రోడ్డు బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

## చెక్కుల పంపిణీ

**నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ లను సద్వినియోగం చేసుకవాలని సూర్యాపేట జిల్లా ఆర్.ఎం. అనిల్ కుమార్, సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగ ప్రసాద్ అన్నారు.గురువారం నడిగూడెం మండలంలోని తెల్లబెల్లిగ్రామంలో మండలంలోని పలు గ్రామాల కు చెందిన 3 కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమయోజన ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువైన 3 చెక్కులను అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఐ మేనేజర్ మూర్తి, ఆకుపాముల బ్యాంక్ మేనేజర్ సుమన్ కుమార్,రాజు,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ,ఉదయ్,కోటేశ్వరరావు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పొల్లా నరసింహారావు మృతి

**అనంతగిరి అక్టోబర్ 16 ప్రభాత వార్త:**



ప్రముఖ వ్యాపారవేత్త సూర్యపేట మహేంద్ర హార్వెస్ట్ డీలర్,రాష్ట్ర బీసీ యాదవ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామానికి చెందిన పొల్లా నరసింహారావు గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఎదుగుతున్న యువతకు ఆదర్శ ప్రాయుడిగా గ్రామంలోని అనేక సేవా కార్యక్రమాలు చేసి తన వంతు సహాయ సహకారాలు అందించారు.ఎన్నో ఆశలతో ఆశయాలతో ఉన్న నరసింహారావు ఇక లేదు అనే వార్త గ్రామాల్లో ఎంతో మందిని కలచివేసింది.వృత్తి రీత్యా అనేక కంపెనీల్లో డీలర్ గా వ్యాపార రంగంలో రాణిస్తూ తన పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ మార్గదర్శకంగా నిలిచాడు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కలివిడిగా ఉండే నరసింహారావు మృతి గ్రామ యువకులకు తీరనిలోటు అని చెప్పాలి.యాదవ్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనేక సేవలందించిన ఆయన అకాల మరణంతో జిల్లా యాదవ సంఘాలు ఆశ్రునైనాలతో శ్రంథాంజలి ఘటించారు.అందరి వాడిగా గ్రామాల్లో మంచి పేరు తెచ్చుకున్న నరసింహారావు మృతితో మొగలాయి కోట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మాస్టారు.... మాస్టారు..... మీ సేవకు మా సెల్యూట్

**- విద్యార్థుల హాజరుపై కృషి చేస్తున్న రాజశేఖర్ మాస్టర్**

**- ఒప్పించి.. మెప్పించి.. బడికి రప్పిస్తున్న ఉపాధ్యాయుడు**

**గరిడేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** బతకలేని బడిపంతులు ఇది ఒకప్పటి సామెత బతుక్కునేర్పిన బడిపంతులు ఇది నేటి సామెత నేటి ఆధునిక సమాజంలో...అత్యాధునిక పరిజ్ఞానం ఒడిఒడిగా అడుగులేస్తుండగా.... ప్రైవేట్ సంస్థలు కొత్త కొత్త సోకులు చూపించి తమ వైపుకు మొత్తం సమాజాన్ని తిప్పుకొని ఉరకలు వేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో..... సర్కారు బడికి వచ్చే వారే కరువైతున్న ప్రస్తుత సమయంలో....ప్రభుత్వ ఉద్యోగం లేని వారు బాధపడుతుండగా..... ప్రభుత్వ ఉద్యోగం పొంది..... తన పని తాను చూసుకునే ఆధునిక కంప్యూటర్ యుగంలో..... నెల నాడు జీతం తీసుకుని.....విద్యార్థులకు తాను చెప్పాల్సి న పాఠాలను మమ....అనిపిస్తూ కాలం వెళ్ళదీస్తున్న ఈ రోజుల్లో..... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు సర్కారుబడి నడిచేందుకు.....బడినిండా విద్యార్థు లు ఉండేందుకు.....పడుతున్న తపన.... చేస్తున్నకృషి....అందరికీ ఆదర్శంగా నిలబడుతుం దనటంలో సందేహమే లేదు.తాను పనిచేస్తున్న సర్కారు బడిలో మారుమూల పల్లెలో బడి నిండా విద్యార్థులను నింపేందుకు ఆ ఉపాధ్యాయుడు చేస్తున్న కృషి ఎనలేనిది.స్కూలుకు వచ్చి పాఠాలు చెప్పి వెళ్లిపోకుండా...తాను పనిచేస్తున్న పాఠశాల పరిధిలోని గ్రామాల్లో ఉన్న విద్యార్థులు అందర్నీ సర్కారు బడికి రప్పించేవనిలో ఆ ఉపాధ్యాయుడు భగీరథుడుగా మారాడు.తాను పనిచేస్తున్న పాఠశాల ఒక విద్యాలయం కాకుండా దేవాలయం లా చూస్తూ ఆ ఆలయంలోకి విద్యార్థులను రప్పించేందుకు అన్ని తానై గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి మెప్పించి.... విద్యార్థులను బడికి రప్పించే ప్రయత్నంలో ఆ



ఉపాధ్యాయుడు విజయం సాధించాడు. బడికి రాకుండా ఇంటి వద్ద ఉన్న విద్యార్థులను తానే వెళ్లి తన మోటార్సైకిల్ పై ఎక్కించుకొని పాఠశాలకు తీసుకువచ్చి పాఠాలు బోధిస్తున్న ఆయన పనితీరు అందరి మనసులను దోచుకుం ది.ఆ ఉపాధ్యాయుడు చేస్తున్న కృషిని ప్రారంభం లో హేళనగా గ్రామస్తులు చూసినప్పటికీ ఇదేమి పట్టించుకోకుండా ఎంతో పట్టుదలతో పట్టువదలని విక్రమార్కుడిలా పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న వైనం ఆ గ్రామస్తులు అందరిని కదిలించింది.ఒకప్పుడు హేళన చేసిన గ్రామస్తులే నేడు ఆ ఉపాధ్యాయునికి అండగా నిలుస్తూ తమ పిల్లలను పాఠశాలకు ఆ మాస్టారు వెంట పంపుతున్నారు. మాస్టారు..... మాస్టారు.... నీ అమూల్యమైన సేవకు ఇదే మా సెల్యూట్ అంటూ.....గ్రామస్తులు ఆ ఉపాధ్యాయుడు వెంట నిలుస్తున్నారు...ఇదంతా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లోని ఒక మారుమూల గ్రామమైన రంగాపురం ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న ఒక యదార్థ సంఘటన..

ఒకప్పుడు కేవలం ఆరుగురు విద్యార్థులతో నడుస్తున్న గరిడేపల్లి మండలం రంగాపురం ప్రాథమిక పాఠశాల ఇప్పుడు 20మంది విద్యార్థుల తో కళకళలాడుతోంది. విద్యార్థులను పాఠశాలకు రప్పించేందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ చూపుతున్న తపన అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. రంగాపురం గ్రామ శివారులో జంగాలకు చెందిన సుమారు 70కుటుంబాలు స్థిరనివాసం ఉంటున్నాయి. వీరిలో చాలా మంది ఆర్థిక ఇబ్బందులు కారణంగా నిజామాబాద్, శంషాబాద్, చిట్యాల, బెంగుతండా, నల్లగొండ, రామకృష్ణాపురం, నరసరావుపేట, విజయవాడ, విస్నన్నపేట వంటి ప్రాంతాలకు వ్యవసాయకూలీ పనికోసం వెళ్తుంటారు. అలాంటి కుటుంబాల్లో తాతలు, తండ్రులు మాత్రమే కాదు వారి తల్లిదండ్రులు కూడా పెద్దగా చదువుకోలేదు. ఇటువంటి పరిస్థితుల్లో పిల్లలలో చదువు పట్ల ఆసక్తి పెంచడం ఓ పెద్ద సవాలుగా మారింది. ఈ సవాలును స్వీకరించి చదువే ఆయుధం అనే డా. బి. ఆర్. అంబేద్కర్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, తల్లిదండ్రులకు పిల్లలను పాఠశాలకు పంపించడం ఎంత ముఖ్యమో ఉపాధ్యాయుడు రాజశేఖర్ వివరించారు. చిన్న చిన్న కారణాలు, పేదరికం, చంటిపిల్లల సంరక్షణ వంటివి చెప్పి విద్యార్థులు పాఠశాలకు రాకుండా ఉంటే వారి భవిష్యత్తు నశించిపోతుందని రాజశేఖర్ మాస్టర్ ఆ కుటుంబాలకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో క్రమంతప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, పాఠశాలకు హాజరు పెంచడంలో విజయం సాధించారు. ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి లక్ష్మయ్య సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త చారుగుండ్ల రాజశేఖర్ కృషి ఫలితంగా రంగాపురం పాఠశాలలో చైతన్యం పొందుతుంది. విద్య అంటే కేవలం పాఠాలు కాదు, భవిష్యత్తు బాట అని నమ్మి పనిచేస్తున్న రాజశేఖర్ మాస్టర్ ప్రయత్నం అందరికీ స్ఫూర్తిదా యకంగా నిలుస్తుంది. రాజశేఖర్ ను స్ఫూర్తిగా తీసుకొని కొంతమంది అయినా ఉపాధ్యాయులు కృషి చేస్తే మరికొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది.

## కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం

**గరిడేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**



ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని గరిడేపల్లి మండల తహసిల్దార్ బండ కవిత అన్నారు. మండలంలోని కీతవారిగూడెం, గడ్డిపల్లి గ్రామాల్లో ఆయా ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను నా సంఘాల చైర్మన్లు జుట్టు కుండ సత్యనారాయణ, గంటా సుధాకర్ రెడ్డి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రయోజనం పొందాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, మానిటరింగ్ అధికారి నారాయణస్వామి, ఆర్ఐలు ప్రవీణ్, రాంబాబు, గడ్డిపల్లి సహకార సంఘం ఉపాధ్యక్షులు శానం వీరభద్రయ్య, పంచాయతీ కార్యదర్శి జానకి, పిఎసిఎస్ డైరెక్టర్లు బొల్లేపల్లి రామనాథం, మంగళగిరి కృష్ణ, కామల్ల సుకన్య, సీఈవో నిడిగొండ కనకయ్య, సంఘం సిబ్బంది కాటేపుల లక్ష్మయ్య, దొంగరి శ్రీను, పాలెల్లి అంజయ్య, నకిరికంటి సాయిలు, కేశ గాని హరీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పేదరిక నిర్మూలన సాధ్యం

**జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్**

గరిడేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త : పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి విద్యతోనే సాధ్యమవుతుందని హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం కీతవారిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఎ) ప్రకారం ప్రతి పౌరుడికి సమాన విద్యా, ఉద్యోగావకాశాలు లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రతిభతో ఉన్నత స్థానాలను సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే జీవిత సత్యాలను తెలుసుకుంటారని తెలిపారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా పేదవారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, భూక్య నాగేశ్వరరావు, చనగాని మహేష్, షేక్ సైదా హుస్సేన్, బుడిగే నరేష్, దాసరి మోహన్, జుట్టు కొండ సంధ్య, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, బానోతు శ్రీను నాయక్, పెండెం సాయిరాం గౌడ్, సాముల సురేందర్ రెడ్డి, కీతా వెంకటేశ్వరరావు, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్, ఎస్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయులు సువర్ణ, ఉపాధ్యాయులు పిట్టల నాగేశ్వరరావు, గుండు సతీష్, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కుల పోరాటాలకు అండ సిఐటియు

**యల్క సోమయ్య గౌడ్**

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాత వార్త :



కార్మికుల హక్కుల పోరాటాలతో పాటు ఆపద సమయంలో వారిని ఆదుకునేందుకు సిఐటియు యూనియన్ ఎప్పుడు ముందుంటుందని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణ సిఐటియు అనుబంధ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సంఘ సభ్యుడు దగ్గుపాటి సందీప్ ఆరోగ్య సమ స్యల కారణంగా ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోవడంతో పాటు ఇంటిలోనే విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసుకొని వారి కుటుంబానికి కావలసిన 15 రోజుల నిత్యావసర వస్తువులు సంఘం నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందీప్ కుటుంబా నికి అండగా ఉంటా మని తెలిపారు. యూని యన్ కార్మికుల సమస్యలను పరిష్క రించడానికి, వారికి అవసరమైన సహాయం అందించడానికి ఎల్ల ప్పుడూ సంఘం కృషి చేస్తుంద న్నారు. భవిష్యత్తులో కార్మిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం అన్నారు. ఈ కార్య క్రమంలో హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షు లు షేక్ నాగుల్ మీరా, కార్యద ర్శులు అమరబోయిన నాగేంద్ర బాబు, సభ్యులు యామాల శ్రీ ను, తురక నరేష్, భారతం రాజే ష్, కొత్తపల్లి శ్రీను, శీలం సైదులు, దుండిగాల నారాయణ,పెదకాసు సారయ్య తదితరులు పాల్గొన్నా రు.

## మహిళలు దేశాన్ని కాపాడే శక్తిగా ఎదగాలి

నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త

మహిళలు దేశాన్ని కాపాడే శక్తిగా ఎదగాలని రాష్ట్రీయ స్వయంసేవక్ నల్లగొండ జిల్లా కార్యవాహ బంటు జనార్దన్ అన్నారు, ఆయన నేరేడుచర్లలో నిర్వహించినరాష్ట్ర సేవికాసమితి 90 వసంతాల విజయదశమి ఉత్సవాలలో ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ నారీశక్తి అనేది గొప్ప తరాన్ని నిర్మిస్తుందనిరాష్ట్ర సే వికాసమితి 1936 సంవత్స రంలో లక్ష్మీ బాయి ఖేల్కర్ మహారాష్ట్రలోని నాగపూర్ లో మొదటగా ఏర్పాటు చేశారని, మహిళలుఆదిపరాశక్తి స్వరూపమని అన్ని రంగాల్లో రాణిస్తూ తనను తాను కాపాడుకుంటూ తన కుటుంబాన్ని కాపాడుతూ దేశాన్ని కాపాడే శక్తిగా తయారవ్వాలనిపిలుపునిచ్చారు, వక్త చెడు మీద మంచి విజయం సాధించినందుకు గుర్తుగా విజయదశమిని జరుపుకుంటాము సమాజంలో ఉన్న చెడును తొలగించడానికి మహిళలందరూ కూడా ముందుకు నడుస్తూ నూతన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని , సమాజానికి దేశానికి స్త్రీ యొక్క శక్తి ఎంతో అవసరమని అన్నారు, మొదట స్థానిక ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఇమ్మడి అనురాధ,మాజి ప్రాంత సహకార్యవాహిక యాద రేవతి , నేరేడుచర్ల వైదేహి శాఖ ముఖ్య శిక్షి క వీరవెల్లి శ్రీలత, సఖియా, గెల్లి మహాలక్ష్మి , గారికె రాధిక, దివ్య, కవిత, మాధవి , శ్రీలత, శోభ, పద్మ, చైత్ర కావ్య, దివ్య,, విజయలక్ష్మి , వైష్ణవ, హరిత, సరిత, మంజుల, ఇందిరా, చంద్రకళ, రాజేశ్వరి, రాధా, మంగ ,శైలజ నాగమణి , గాయత్రి తదితరులు పాల్గొన్నారు




## క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాత వార్త :



సెప్టెంబర్ లో నిర్వహించిన క్యా ట్ నాలెడ్జ్ ఆపి ట్యూడ్ టెస్ట్) ఒలంపియాడ్‌లో హుజూర్ నగర్ చైతన్య హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సి పల్ పోసాని వెంకటరమ ణారావు తెలిపారు. రాష్ట్ర వ్యా ప్తంగా వేలాది మంది విద్యార్థు లు పాల్గొన్న ఈ పోటీలో శ్రీ చైతన్య పాఠశాల 90 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 51 మంది మొదట లెవెల్ విజయ వంతంగా పూర్తి చేసుకుని రెండో లెవెల్ కు ఎంపిక అయ్యారని తెలిపారు. మ్యాథ్స్ లో 20 మంది, ప్యాట్ లో 10 మంది, చాట్లో 21 మంది ఎంపిక అయ్యా రన్నారు. రెండో లెవెల్ కి ఎంపికై న విద్యార్థులను గురువారం పాఠశాలలో అభినందించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పా టు మేధస్సు ను పెంచే పోటీ పరీ క్షల్లో శిక్షణ ఇచ్చి వారిని ప్రతిభ చాటే విధంగా శిక్షణ అందిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్ శ్రీని వాసరెడ్డి, మాల కొండయ్య, రామకృష్ణారెడ్డి, గురవయ్య, ప్రియాంక, బత్తిని శ్రీనివాస్, హనుమ, సంఘమిత్ర, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలన కమిటీల పేరుతో డిఈఓ, ఎంఈవో పోస్టుల భర్తీ

చిన్నగూడూరు,అక్టోబర్16,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్ చిన్నగూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అనంతరం గుండంరాజుపల్లిలో జరిగిన సబ్‌కమిటీలో జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న ఎంఈవో, డిప్యూటీ ఈవో, డిఈఓ పోస్టులను భర్తీచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి పోస్టులను భర్తీచేయకుండా పాఠశాలల్లో బోధిస్తున్న రెండుశాతం ఉపాధ్యాయులను పాఠశాలల తనిఖీ కోసం వినియోగించుకోవడం వలన అంతర్గత సమస్యలు తలెత్తి వ్యవస్థ మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకట్రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకయ్య, కృష్ణ, ఉస్మాన్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్16,ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల బాల బాలికలందరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇతర ఆన్‌లైన్ గేమ్స్, వాట్సప్ వీడియో కాల్స్ ద్వారా మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు నేరాల పట్ల తల్లిదండ్రులకు, పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్‌చేసి స్థానిక పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, 150మంది విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎంఎల్, పాలసీ అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ప్రవీణ్‌కుమార్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ఐఎంఎల్, పాలసీ అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి, భిక్షపతి, అశోక్‌లతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఐఎంఎల్, పాలసీ- 2025-27 ద్వారా మద్యం దుకాణాల లైసెన్స్‌లకు సంబంధించి సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18వరకు జిల్లాలోని 61షాపుల కోసం గెజిట్ ద్వారా ధరఖాస్తులను కోరడం జరిగిదని ఇప్పటి వరకు 243ధరఖాస్తులు వచ్చాయని, ఇంకా రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున ధరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిన తర్వాత అక్టోబర్ 23న పట్టణంలోని ఎ.బి ఫంక్షన్ హాల్లో ఉదయం 11గంటలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు.

## ఆహారం అందరి హక్కు

బయ్యారం,అక్టోబర్16,ప్రభాతవార్త:

గాలి,నీరు తర్వాత ఆహారం మూడవ అత్యంత ప్రాథమిక మానవ అవసరమని సూరం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మెరుగైన జీవితం, మంచి భవిష్యత్తుకి ఆహార హక్కు అనే థీమ్‌తో ప్రతి ఏడాది ప్రపంచ ఆహార దినోత్సవాన్ని అక్టోబర్ 16న నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిదని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆహారం, జీవితం, స్వేచ్ఛ, పని, విద్య వంటి హక్కులు ఉండాల్సిందేనని అన్నారు. జనాభా కంటే ఎక్కువమందికి తగినంత ఆహారాన్ని రైతులు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఎంతోమంది ఆకలితో కటకటలాడుతున్నారన్నారు. వాతావరణ మార్పులు, సంఘర్షణలు, ఆర్థిక మాద్యం, అసమానత తదితర కారణాలతో ఎంతోమంది ఆకలితో బాధపడుతున్నారని ఎవరు కూడా ఆహారాన్ని వృధా చెయ్యెద్దని ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి ప్రజలకు సూచించారు.